

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 448 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 17 జూన్ 2025 | వెల : 4/-

- గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ కొందరికే చుట్టంగా మారింది
- మొదటి రోజు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని భారాస నేతలు కుట్ర చేశారు.
- భారాస ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీ చేయలేకపోతే మేం ఆరు నెలల్లోనే చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

## రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో

# 'రైతునేస్తం'



### రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేశాం: రేవంత్‌రెడ్డి

రంగారెడ్డి

గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ కొందరికే చుట్టంగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటి రోజు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని భారాస నేతలు కుట్ర చేశారని మండిపడ్డారు. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం రైతుల కోసం రూ. 1.01 లక్షల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. భారాస ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీ చేయలేకపోతే మేం ఆరు నెలల్లోనే చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ - మిగతా3లో



## భయంతో చచ్చిపోతున్నాం

- భారతీయుల తరలింపునకు కేంద్రం ఆపరేషన్!
- ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న వేళ ఇరాన్‌లో విదేశీయుల తరలింపునకు ఆ దేశ అధికారులు అనుమతి
- ఇరాన్‌లో సుమారు పదివేల మంది భారతీయులు ఉన్నట్టు తెలుస్తోంది
- ఆపరేషన్ పేరుతో ఖరారు చేయాల్సి ఉన్నట్టు సమాచారం.



## మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం

- 140 కోట్ల భారతీయులకు దక్కిన గౌరవం
- 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3' ప్రధానం
- ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.



## రెండు విడతల్లో కుల-జనగణన

- ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జనగణనపై గెజిట్ విడుదల
- జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్‌లో.. 2026 అక్టోబర్ 1 నాటికి కుల జనగణన ముగియనుంది.
- మిగతా రాష్ట్రాల్లో 2027మార్చి 1నాటికి జనగణన పూర్తి
- 15 ఏళ్ల తర్వాత దేశంలో జన గణన
- పౌరులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ గణనను కూడా ఎంచుకోవచ్చు

## వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి

# వసతులు ఉండాలి

- వైద్య కళాశాలల పనులపై కార్యాచరణ ప్రణాళిక
- కళాశాలల్లో క్షేత్ర స్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ
- మూడేళ్లలో అన్ని కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో ఉండాలి
- నర్సింగ్ కళాశాలల్లో ఆప్షనల్‌గా జపనీస్ ఉండాలి...
- వైద్యారోగ్య సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్:

రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి... ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు... ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి వసతులు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అన్ని కళాశాలల్లో మూడేళ్లలోగా వసతుల నిర్మాణం పూర్తి అవ్వాలని నిర్దేశించారు. ప్రతి కళాశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు అధికారుల కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైద్య కళాశాలల అవసరాలు, నిధుల వివరాలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీల భర్తీ, సిబ్బంది ప్రమోషన్లపై చర్చించారు. అనుబంధ ఆస్పత్రుల్లో - మిగతా3లో



## నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం

- వెల్లడించిన ఆస్పత్రి వర్గాలు
- అనారోగ్య సమస్యలతో ఆదివారం ఆమె ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే
- ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడి

## అధిష్ఠానంతో సంప్రదించకుండా

# ప్రకటనలు చేయొద్దు



- మంత్రి పొంగులేటిపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీరియస్
- కేబినెట్ అంశాలను ముందుగానే మీడియాతో మాట్లాడితే ఎలా అంటూ మండిపడ్డారు
- ఒకరి మంత్రిత్వ శాఖపై మరొకరు మాట్లాడటమేంటి

హైదరాబాద్

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఆదివారం పొంగులేటి ప్రకటన చేశారు. ఈ విషయంలోనే పొంగులేటిపై పీసీసీ చీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడిన ఎన్నికలపై పొంగులేటి ప్రకటనను టీపీసీసీ చీఫ్ తప్పుబట్టారు. కేబినెట్ అంశాలను ముందుగానే మీడియాతో మాట్లాడితే ఎలా అంటూ మండిపడ్డారు. ఒకరి మంత్రిత్వ శాఖపై మరొకరు మాట్లాడటమేంటని ప్రశ్నించారు. - మిగతా3లో



## ఆ వంతెన ప్రమాదకరమని ముందే హెచ్చరించాం

- సీఎం దేవేంద్ర ఫడణవీస్
- దీని తీవ్రత గురించి తెలియక పర్యటకులు దానిపైకి వెళ్లి ఉంటారు
- తుప్పు పట్టిన వంతెన బరువు ఆపలేక కూలిపోయింది
- అయితే.. కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

## నా అరెస్ట్ తప్పదు..

# ఎవర్నీ వదలను..



- తెలంగాణ కోసం అనేక సార్లు జైలుకు వెళ్లిన వ్యక్తిని
- ఫార్ములా ఈ-రేస్ అంశం నాలుగు గోడల మధ్య నన్ను విచారించడం కాదు
- అసెంబ్లీ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు చర్చిద్దామని సవాల్
- చర్చించే దమ్ము, ధైర్యం లేక రేవంత్ రెడ్డి పారిపోయారు
- వారం కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరైన సమాధానాలు చెప్పారు.

హైదరాబాద్

తెలంగాణ కోసం అనేక సార్లు జైలుకు వెళ్లిన వ్యక్తిని తాను అన్నారు. ఫార్ములా ఈ-రేస్ అంశం నాలుగు గోడల మధ్య నన్ను విచారించడం కాదన్నారు. అసెంబ్లీ - మిగతా3లో

# రెండు విడతల్లో కుల-జనగణన

**ముంబై :** దేశంలో 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు జన గణన జరగనుంది. రెండు దశల్లో పూర్తి కానున్న జన, కుల గణన పూర్తి చేయాలని హోం మంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జనగణనపై గెజిట్ విడుదల చేసింది. దేశంలో రెండు విడతల్లో జనగణన జరగనుంది. జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్‌లో.. 2026 అక్టోబర్ 1 నాటికి కుల జనగణన ముగియనుంది. మిగతా రాష్ట్రాల్లో 2027మార్చి 1నాటికి జనగణన పూర్తికానుంది. 15 ఏళ్ల తర్వాత దేశంలో జన గణన జరగనుంది. దీనికి సంబంధించింది కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 1948 జనాభా లెక్కల చట్టం (1948లో 37)లోని సెక్షన్ 3 ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ జనగణన చేపట్టాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో రెండు విడుతల్లో జన గణన జరగనుంది. 2026 అక్టోబర్ 1 నాటికి జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్ లో జన గణన ప్రక్రియ ముగియనుంది. మిగతా రాష్ట్రాల్లో 2027 మార్చి 1 నాటికి జన గణన పూర్తి కానుంది. జనగణనతో పాటే కులగణన సైతం కేంద్రం నిర్వహించనుంది..జన గణన ఏవిధంగా జరపాలని అన్న దానిపై ఉన్నతాధికారులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సమీక్ష జరిపారు. జనగణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పనిచేయనున్నారు. డిజిటల్ రూపంలోనే ట్యాబ్ ల ద్వారా జనాభా లెక్కల సేకరణ కొనసాగనుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటు ఉండనుంది.. జన, కుల గణనలో డేటా భద్రత కోసం కేంద్ర హోంశాఖ కఠినమైన చర్యలు తీసుకుంది.. సమాచారం సేకరణ, బదిలీ, స్టోరేజీని కోసం అత్యంత కట్టుదిట్టంగా భద్రతా చర్యలను తీసుకోనుంది హోంశాఖ..ప్రస్తుతం అధికారిక లెక్కల ప్రకారం.. భారత జనాభా 140 కోట్లు.. చైనా తరువాత అత్యంత అధిక జనాభా కలిగిన దేశంగా భారత్ ఉంది. 2011 లో చివరిసారి జన గణన జరిగింది. కోవిడ్ కారణం వల్ల 2021 లో జరగాల్సిన జన గణన వాయిదా పడింది. స్వతంత్ర భారత చరిత్రలో కుల ఆధారిత జన గణన జరగడం ఇదే తొలిసారి. ఈసారి జరిగే జన గణన వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లలో మార్పులు, మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ నియోజవర్గాల పునర్విభజనకు ప్రామాణికంగా ఉండనుంది. ఇప్పటికే



తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టి రిజర్వేషన్లలో మార్పులు తీసుకువచ్చింది. మరి కేంద్రం చేసే జన కుల గణన దేశంలో ఎటువంటి మార్పులు తీసుకువస్తుందో వేచి చూడాలి

**16వ జనగణన**

2027 మార్చి 1వ తేదీ నాటికి రెండు దశల్లో పూర్తి కానున్న జన, కుల గణన పూర్తి చేయాలని హోం మంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు.. జనగణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పనిచేయనున్నారు. డిజిటల్ రూపంలోనే ట్యాబ్ ల ద్వారా జనాభా లెక్కల సేకరణ సాగనుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటు కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కేంద్ర హోంశాఖ కఠినమైన చర్యలు తీసుకుంటుంది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని హోంశాఖ అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్టు వివరించింది. మొత్తంగా 16వది. స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన ఇది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో జరుగుతుంది. తొలి విడత ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి జరుగుతుంది. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో రెండో దశలో 2027, మార్చి 1 నుంచి జన గణనను చేపట్టనున్నారు. ఈసారి జనాభా లెక్కలతోపాటే కుల గణనను కూడా చేపట్టనున్నారు.దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. సాధారణంగా జనగణనను పదేళ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. అప్పుడు కూడా రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. ఆ ప్రకారంగా 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే నాటి కొవిడ్ కల్లోలపరిస్థితుల కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. దీంతో తాజాగా 16 ఏళ్ల తర్వాత మళ్లీ జనాభా గణనను కేంద్రం ఉపక్రమించింది. జనాభా లెక్కల సేకరణకు కేంద్రం 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసింది. ఇక 2021లో జనగణన కోసం ప్రభుత్వం రూ.12,695.58 కోట్లను కేటాయించగా.. ఈసారి జనగణనకు రూ. 13 వేల కోట్ల వరకూ వ్యయం అయ్యే అవకాశం ఉండగా.. ప్రస్తుతానికి కేంద్రం 2025-26 బడ్జెట్‌లో కేవలం రూ. 574.80 కోట్ల నిధులను మాత్రమే కేటాయించింది.

# దయచేసి ఆపండి..
# ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఎయిరిండియా బాధిత కుటుంబం విజ్ఞప్తి

**ఇంటర్‌నెట్ డెస్క్:** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనలో 241 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఓ వైపు ప్రమాదంలో తమ వారు ప్రాణాలు కోల్పోయారనే షాక్ నుంచి ఇప్పటికీ వారి కుటుంబ సభ్యులు తేరుకోలేకపోతున్నారు. తమ వారి మృతదేహాల కోసం తిండీ నిద్రా లేకుండా ఘటనా స్థలంలో నాలుగు రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. మరోవైపు మృతులకు సంబంధించిన ఫొటోలు, పలు వీడియోలను ఉపయోగించుకొని పలువురు ఇన్‌ఫ్లుయెన్సర్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తుండడంతో విసుగు చెందిన మృతుల కుటుంబసభ్యులు ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రాజస్థాన్‌లోని బాంస్‌వాడకు చెందిన డాక్టర్ కోమి వ్యాస్ భార్యాపిల్లలతో విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబానికి చెందిన ఫేక్, ఫొటోలను పలువురు నెటిజన్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని కోమి వ్యాస్ బంధువు కుల్దీప్ భట్ ఆరోపించారు. లైక్స్, వ్యూస్ కోసం ప్రమాద ఘటనకు సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. “మా కుటుంబానికి వచ్చిన కష్టంతో ఇప్పటికే మేమంతా మానసికంగా కుంగిపోయి ఉన్నాం. మాలాగే మరో 270కి



పైగా కుటుంబాలు తమ వారిని కోల్పోయి విచారంలో మునిగిపోయి ఉన్నాయి. కానీ ఇవేవీ పట్టించుకోకుండా కొందరు ఇన్‌ఫ్లుయెన్సర్లు వారి లైక్‌లు, కామెంట్ల కోసం ప్రమాదానికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేస్తున్నారు. కోమి కుటుంబం విమానం ఎక్కగానే దిగిన ఫొటో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఆ ఫొటో నుంచి ఏఐ వీడియోలు చేస్తున్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుమార్తె మిరియా (8)కు చెందినదని ఓ మృతదేహం ఫొటోను షేర్ చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆమెకు దహన సంస్కారాలు చేస్తున్నట్లు మరికొన్ని వీడియోలు కూడా పెడుతున్నారు. చిన్నారి శరీరం పూర్తిగా కాలి బూడిదయ్యిందని వదంతులు సృష్టిస్తున్నారు. కోమి పేరుతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు తెరిచి.. వారి ఫొటోలు దుర్వినియోగం చేస్తున్నారు. ఇప్పటివరకు వారి మృతదేహాలు కూడా దొరకకపోవడంతో శోకసంద్రంలో మునిగిపోయి ఉన్నాము. లైకుల కోసం తప్పుడు ప్రచారాలు వ్యాప్తి చేస్తూ.. మమ్మల్ని మరింత క్షోభకు గురిచేయకండి” అని విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానాశ్రయానికి సమీపంలో ఉన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోవడంతో మొత్తం 274 మంది మృతిచెందారు. రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ కోమి వ్యాస్ ఇటీవలే లండన్‌కు వెళ్లారు. తన కుటుంబాన్ని కూడా లండన్‌కు తీసుకెళ్లేందుకు ప్రమాదం జరగడానికి రెండు రోజుల క్రితమే ఇండియాకు తిరిగివచ్చారు. ఎన్నో ఆశలతో కుటుంబమంతా కలిసి లండన్‌కు బయలుదేరగా ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయారు.

## మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం..



**నికోసియా:** సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం ‘గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3’ ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం. అవార్డు ప్రదానానికి సంబంధించిన వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరుగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు.

# ఆ వంతెన ప్రమాదకరమని ముందే హెచ్చరించాం



**పుణె:** మహారాష్ట్రలోని ఇంద్రాయణి నదిపై వంతెన కూలిపోయిన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఈ వంతెన ప్రమాదకరమని ఘటన జరగకముందే హెచ్చరించామని తెలిపారు. దీని తీవ్రత గురించి తెలియక పర్యటకులు దానిపైకి వెళ్లి ఉంటారని అన్నారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. “ప్రమాద ఘటన జరగకముందే ఆ వంతెన ప్రమాదకరమని స్థానిక కలెక్టర్ ఇప్పటికే ప్రకటించారు. అక్కడ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. కానీ, దాని తీవ్రత గురించి తెలియక అధిక సంఖ్యలో వంతెన పైకి వెళ్లారు. తుప్పు పట్టిన వంతెన బరువు ఆపలేక కూలిపోయింది. అయితే.. కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయి” అని ఫడణవీస్ తెలిపారు. ఈ ప్రమాదం తర్వాత పర్యాటక ప్రాంతాల్లో భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాగా.. పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు అధిక సంఖ్యలో వచ్చారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## ‘భయంతో చచ్చిపోతున్నాం’



**ఢిల్లీ:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం నడుస్తోంది. బాంబు దాడుల కారణంగా భయాందోళన వాతావరణం నెలకొంది. మరోవైపు.. ఇజ్రాయెల్‌లో ఉన్న వివిధ దేశాల ప్రజలు ఎప్పుడేం జరుగుతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులకు తరలించేందుకు ?కేంద్రం ఆపరేషన్ చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న వేళ ఇరాన్‌లో విదేశీయుల తరలింపునకు ఆ దేశ అధికారులు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులను తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ చేపట్టనుంది. ఇరాన్‌లో సుమారు పదివేల మంది భారతీయులు ఉన్నట్టు తెలుస్తోంది. ఆపరేషన్ పేరుతో ఖరారు చేయాల్సి ఉన్నట్టు సమాచారం. అయితే, ప్రస్తుతం గగనతలం మూసివేసినందున.. భూసరిహద్దుల మీదుగా విదేశీయులకు తీసుకెళ్లొచ్చని ఇరాన్ విదేశీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ఇరాన్‌లో తమ పరిస్థితి దినదినగండంగా ఉందని భారతీయ విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వీలైనంత త్వరగా తమను స్వదేశానికి తీసుకెళ్లాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి వైద్య విద్యార్థి ఇంతిసాల్ మొహిదీన్ మాట్లాడుతూ..‘శుక్రవారం తెల్లవారుజామున భారీ పేలుడు శబ్దాలతో నిద్రలో నుంచి ఉలిక్కిపడి లేచా. నాతోపాటు చాలామంది బేస్‌మెంట్‌కు పరుగులు తీశాం. అప్పటినుంచి మాకు నిద్ర లేని రాత్రులే మిగిలాయి.

## విమానం మండుతుండగా నడుచుకుంటూ బయటకు.. మృత్యుంజయుడి మరో వీడియో



ఇంటర్నెట్ డెస్క్: అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్ ప్రమాదం అనంతరం ఆయన నడచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి. విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా (%ాఆతీ ×అఆఖ%) విమానంలోని 11-ఏ సీటులో ఆయన కూర్చున్నారు. విమానం కూలగానే తన సీటు విరిగి కింద పడిపోయిందని.. అందుకే విమానంలో చెలరేగిన మంటలు తనకు అంటుకోలేదని ఇటీవల తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్టు.. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ బయటకు వచ్చానని అన్నారు. ఈ ప్రమాదంలో విమానంలో 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కరే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక, విమానం భవనంపై కూలడంతో అందులోని 33 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే.

## నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం..

**దిల్లీ:** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆరోగ్యం మెరుగుపడుతోంది. అనారోగ్య సమస్యలతో ఆదివారం ఆమె దిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలోని గ్యాస్ట్రో విభాగంలో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. ఈ నెల 9న సోనియా ఇదే ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కొన్ని రోజుల క్రితం శిమ్లా పర్యటనలో ఉన్న ఆమెకు రక్తపోటు ఎక్కువకావడంతో అక్కడ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే.

## భారీ పేలుడు.. ఐదుగురు మహిళలు మృతి, తొమ్మిది మందికి గాయాలు

ఉత్తర ప్రదేశ్‌లోని బాణసంచా కర్మాగారంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో తొమ్మిది మంది మహిళలకు తీవ్రగాయాలు అయ్యాయి. వీరందరినీ హుటాహుటిన దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు. అటార్సి గ్రామంలోని టపాసుల తయారీ కేంద్రంలో ఈ పేలుడు సంభవించింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి అత్యవసర సేవలైన అగ్నిమాపక, అంబులెన్స్, పోలీసులు భారీగా చేరుకున్నారు. చనిపోయిన వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై రాజబ్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ.. ‘ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు అటార్సిలోని లైసెన్స్ పొందిన బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, అంబులెన్స్, అగ్నిమాపక దళం ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళా కార్మికులు మరణించారు. తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం'

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానిదని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. " రాష్ట్రంలో ఎవరు, ఏవిధంగా చనిపోయినా.. ప్రతిపక్ష నేతలు సంబరపడుతున్నారు. విద్యార్థులు చనిపోయినా, రైతులు చనిపోయినా సంబరపడుతున్నారు. భారాస నేతలు ఫోన్ ట్యాపింగ్‌తో అరాచకం చేశారు. భార్యాభర్తలు కూడా ఫోన్‌లో స్వేచ్ఛగా మాట్లాడుకోలేని పరిస్థితి ఉండేది. సర్పంచ్‌లకు బిల్లులు పెండింగ్ పెట్టింది గత ప్రభుత్వమే. నేను సీఎం అయ్యేనాటికే సర్పంచ్ పదవీకాలం ముగిసిపోయింది. గత సీఎం అందినకాడికల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజార్చారు. రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు.

గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా పథకాలను రద్దు చేసింది. పదేళ్లపాటు వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు ఇవ్వలేదు. రైతులు వ్యయసాయంలో సోలార్ పంపుసెట్లను ఉపయోగించాలి. పేదలకు భూములు పంచింది, పట్టాలు పంచింది ఇందిరమ్మ ప్రభుత్వమే. భూ



గరిష్ఠ పరిమితి చట్టం చేసి.. దొరల వద్ద ఉన్న అధిక భూమిని సేకరించింది. ఆ భూమిని పేదలకు పంచింది ఇందిరమ్మ ప్రభుత్వమే" అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది.

**9 రోజుల్లో రైతు భరోసా పంపిణీ పూర్తి: భట్టి విక్రమార్క**

ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. " 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం" అని భట్టి తెలిపారు.

# నా అరెస్ట్ తప్పదు.. ఎవర్నీ వదలను..

-మొదటిపేజీ తరువాయి

సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు చర్చిద్దామని సవాల్ చేశారు. చర్చించే దమ్ము, ధైర్యం లేక రేవంత్ రెడ్డి పారిపోయారన్నారు. వారం కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరైన సమాధానాలు చెప్పారు. పార్ములా ఈ రేసు కేసులో విచారణకు మరోసారి హాజరవుతున్నారు. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు. ఇలాంటి విచారణలకు బీఆర్ఎస్ బెదిరిపోదని ఎన్ని కుట్రలైనా చేసుకోవాలంటూ సవాల్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. ఒకసారి కాదు వందసార్లైనా జైలుకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీ విచారణలు, కమిషన్ల వలన, రాజకీయ వేధింపుల వలన వెనక్కి తగ్గేదేలేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలు మోసాన్ని ఎండబెట్టడంలో తమను ఇవేవీ ఆపలేవని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో, డిక్లరేషన్ల పేరుతో ప్రజలకు చేసిన దగాను ఎండగడుతూనే ఉంటమని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలైనా చేసుకో రేవంత్ రెడ్డి అంటూ సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ సవాల్ చేశారు. ఫార్ములా ఈ రేసు కేసులో విచారణకు హాజరయ్యే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. తెలంగాణ ప్రజల కోసం ఒకసారి కాదు వందసార్లు అయినా జైలుకు వెళ్తానని చెప్పుకొచ్చారు. ఒకటి కాదు వెయ్యి కేసులు పెట్టుకున్నా తెలంగాణ ప్రజల తరఫున కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ అస్తిత్వానికి బీఆర్ఎస్ శ్రీరామ రక్ష అని పునరుద్ఘాటించారు. పార్ములా ఈ రేసుకు సంబంధించి పూర్తి అవగాహన ఉన్నందున మరోసారి విచారణకు రావాలని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ నోటీసులు ఇచ్చారు కేటీఆర్‌తో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. ఇందులో నిధుల చెల్లింపులో అక్రమాలు జరిగాయని ఆరోపణలతో ఏసీబీ విచారణ చేపట్టింది. ఇప్పటికే ఈ కేసులో ప్రత్యేకప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెడ్ ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ ఎన్ రెడ్డిని అధికారులు ప్రశ్నించారు. లండన్‌లో ఉన్న పార్ములా ఈ ఆపరేషన్స్ ఎఫ్ఓను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రశ్నించారు. తనను అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తారని తెలుసన్నారు మాజీ మంత్రి కేటీఆర్. తనకు జైలు కొత్తేమీ కాదన్నారు. .కేటీఆర్‌ను కూడా ఇప్పటికే ఒకసారి ఏసీబీ అధికారులు విచారించారు. ఇప్పుడు మరోసారి విచారణకు రావాలనీ? గతనెల 29న నోటీసులు జారీ చేశారు. తాను విదేశాల్లో ఉన్నందున ఆ తేదీల్లో విచారణకు రాలేకపోతున్ననీ అధికారులకు సమాచారం ఇచ్చారు. తిరిగి వచ్చిన తర్వాత దర్యాప్తునకు వస్తాని స్పష్టం చేశారు. దీంతో ఆయన విదేశాల



నుంచి తిరిగి వచ్చిన తర్వవాత మరోసారి నోటీసులు జారీ చేశారు. దీంతో ఇవాళ విచారణకు హాజవుతున్నారు. 6 జనవరి 2025 న ఏసీబీ మొదటి సారి కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

## సిట్ ముందుకు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సాక్షిగా మారబోతున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయం వద్ద ఆయన తన వాంగ్మూలం ఇవ్వనున్నారు. నవంబర్ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ ఫోన్‌ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్‌ను కేసు విచారణలో భాగంగా సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని జూబ్లీహిల్స్ ఏసీపీ కోరారు. పోలీసుల సూచన మేరకు ఆయన మంగళవారం హాజరుకానున్నారు. ఈ కేసులో గతంలో ూఎః మాజీ చీఫ్ ప్రభాకర్ రావును కూడా పోలీసులు విచారించారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న రాజకీయ నాయకుల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఎస్ఐబీలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన ఒప్పుకున్నట్లు తెలిసింది. కాంగ్రెస్, బీజేపీ నాయకులపై నిఘా పెట్టినట్లు కూడా తెలుస్తోంది. గతంలో అరెస్ట్ అయిన అధికారులు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము పనిచేశామని ఇప్పటికే సిట్ విచారణలో తెలిపారు. బీఆర్ఎస్ 2023 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేయగా.. ఆ తర్వాత ఎస్ఐబీ కార్యాలయం నుంచి హార్డ్ డిస్క్‌లు అదృశ్యమయ్యాయి.. ఈ కేసులో విచారణను వేగవంతం చేయడానికి ప్రభాకర్ రావు, మరో నిందితుడైన డీఎస్పీ ప్రణీత్ రావులను కలిపి విచారించే అవకాశం ఉంది. ఈ కేసులో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు, జర్నలిస్టులు, పౌర సమాజ సభ్యులు, చివరికి న్యాయమూర్తుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేయబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసులో అరెస్టయిన ప్రణీత్ రావు, సెన్సిటివ్ నిఘా డేటాను కలిగి ఉన్న హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసి, వాటిని మూసీ నదిలో పారేసినట్లు ఒప్పుకున్నారు. ఇది కేవలం ఫోన్ ట్యాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకుల కదలికలు, ఆర్థిక లావాదేవీలు, అంతర్గత వ్యూహాలను పసిగట్టేందుకు అప్పటి ప్రభుత్వం చేసిన ప్రయత్నంగా భావిస్తున్నారు. ఈ కేసు విచారణలో భాగంగా మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలం అనంతరం మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## అన్నా... చెల్లెమ్మ ప్రేమ..

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వంకుట్ల తారకరామారావు, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్య రాజకీయ విభేదాలు ఇటీవల బయటపడ్డాయి. కేటీఆర్‌ను పార్టీ వారసుడిగా ప్రకటించడం కవితకు నచ్చలేదు. దీంతో డీయర్ డాడీ.. అంటూ కేసీఆర్‌కు ఓ లేఖ రాసింది. పార్టీలోని లోపాలను బయటపెట్టింది. దీంతో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇలాంటి సమయంలో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులపై కవిత స్పందించడం చర్చనీయాంశమైంది. తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత, కేటీ రామారావు (కేటీఆర్) మధ్య పార్టీ వ్యవహారాలపై విభేదాలున్నాయన్న ప్రచారం నేపథ్యంలో, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ కవిత,ఫార్ములా?ఈ కేసులో కేటీఆర్‌కు యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) జారీ చేసిన తాజా నోటీసును తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాజకీయ ఉద్దేశంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రగా కవిత ఆరోపించారు. ఈ సంఘటన రాజకీయ వివాదాన్ని రేకెత్తించడమే కాకుండా, బీఆర్ఎస్?కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది.కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో నిర్వహించిన ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు. అయితే, ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో ఏసీబీ, కేటీఆర్‌తోపాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై కేసు నమోదు చేసింది. ఈ కేసులో భాగంగా, ఏసీబీ ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌ను రెండుసార్లు విచారించింది. అలాగే, జనవరి 16న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు కూడా కేటీఆర్ హాజరయ్యారు..తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, మీడియాతో మాట్లాడుతూ, ఈ నోటీసును రాజకీయ ప్రతీకారంగా అభివర్ణించారు. "మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ జారీ చేసిన నోటీసు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కుట్ర తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నోటీసును మళ్లీ జారీ చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా, వారి వైఫల్యాలను ప్రజల ముందు బయటపెడతాం," అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ స్పందన, కవిత?కేటీఆర్ మధ్య విభేదాల పుకార్లను తిప్పికొట్టడమే కాకుండా, బీఆర్ఎస్‌లో ఐక్యతను ప్రదర్శించే ప్రయత్నంగా కనిపిస్తుంది.బీఆర్ఎస్ కోణంలో.. కవిత ఆరోపించినట్లు, ఈ నోటీసు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి జారీ చేసినదిగా భావిస్తున్నారు. ఫార్ములా?ఈ కేసు గతంలోనూ వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ నోటీసు బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలహీనపరచడానికి ఉపయోగపడుతుందని వారు వాదిస్తున్నారు.ఏసీబీ కోణంలో.. ఫార్ములా?ఈ ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై చట్టపరమైన విచారణ జరుపుతున్నట్లు పేర్కొంటోంది. కేటీఆర్, అరవింద్ కుమార్‌లపై నమోదైన కేసు ఆధారంగా, విచారణను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా ఏసీబీ భావిస్తుంది.ఈ నోటీసు, తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తుతూ, ఈ నోటీసును రాజకీయ కుట్రగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది.

## వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి వసతులు ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

పరికరాలు, సరిపడా పడకలను పెంచాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ అనుమతులకు తాను చొరవ తీసుకుంటానని తెలిపారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా బోధించాలని కోరారు. జపాన్‌లో తెలంగాణ నర్సులకు డిమాండ్ ఉందని అన్నారు. ఆస్పత్రుల్లో రోగులు, వైద్యుల మానిటరింగ్ కోసం యాప్‌పై అధ్యయనం చేయాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలపై ప్రతి నెల మూడో వారం సమీక్ష నిర్వహించాలని వైద్యశాఖ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ, వైద్యారోగ్య శాఖ డైరెక్టరేట్ డాక్టర్ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానంతో సంప్రదించకుండా ప్రకటనలు చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి



అధిష్టానంతో సంప్రదించకుండా ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ సూచించారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ రేపు(మంగళవారం) పోలీసులకు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 ఎన్నికల వేళ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేష్‌గౌడ్ పనిచేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాపింగ్ చేసిందని మహేష్‌గౌడ్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

**పొంగులేటి ఏమన్నారంటే..**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ నెలాఖరులోపు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలిపారు. త్వరలో ఎన్నికల తేదీల ప్రకటన ఉంటుందని అన్నారు. సోమవారం జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, అనంతరం సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే పొంగులేటి అధిష్టానాన్ని సంప్రదించకుండా స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా మాట్లాడతారని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ ప్రశ్నించారు. ఇప్పుడు ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు సోమవారం (జూన్ 16) విడుదలయ్యాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరైన విద్యార్థులతోపాటు మార్కులను పెంచుకోవడానికి ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాసిన వారికి కూడా ఫలితాలను వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్ బిఐఎతివ.ఇఃణణ.ణనీల.తిని లేదా తీవబబీశ్రీబిబ.ఇఃణణ.ణనీల.తినిలలో విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు.సబ్జెక్ట్ వైజ్ విద్యార్థుల మార్కుల వివరాలు బోర్డు అధికారులు అందుబాటులో ఉంచారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్షలు రాసిన విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తాజా ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ లో 67.4 శాతం, సెకండ్ ఇయర్ లో 50.82 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.కాగా ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,12,724 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ఫస్ట్ ఇయర్ జనరల్‌లో 2,49,204 మంది, ఒకేషనల్‌లో 17,003 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక సెకండ్ ఇయర్ జనరల్‌లో 1,34,988 మంది, ఒకేషనల్‌లో 12,402 మంది విద్యార్థులు ఉన్నారు. మే 22 నుంచి మే 29వ తేదీ వరకు రోజుకు రెండు విడతల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే.

రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తులు..

ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఫలితాలను విడుదల చేశారు. తాజా ఫలితాల్లో విద్యార్థులకు తమ మార్కుల విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 17 నుంచి జూన్ 23, 2025వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.100 చొప్పున విద్యార్థులు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రీవెరిఫికేషన్‌తోపాటు స్కాన్ కాఫీ పొందుకు ఒక్కో సబ్జెక్టుకు రూ.600 చెల్లించవల్సి ఉంటుంది.ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత భారీగా పెరిగినట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఫస్టియర్లో 67.4 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా.. 2024లో 63.86శాతం, 2023లో 62.58 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఇక సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసైనట్లు ఇంటర్ బోర్డు తెలిపింది.

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఫెయిలైతే ఏం చేయాలి?

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో కూడా ఫెయిల్ అయిన విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకుని మళ్లీ మరోమారు సమాధాన పత్రాలను వెరిఫై చేయవచ్చు. ఒకవేళ ఇందులోనూ ఫెయిల్ అయితే.. నిరుత్సాహ పడకుండా వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసి చక్కగా పాస్ అవ్వొచ్చు. అప్పటి వరకు ట్యూషన్ లేదా ఇంట్లోనే ప్రిపరేషన్ సాగిస్తే తప్పక పాస్ అవుతారు. ఇక ఫస్ట్ ఇయర్ విద్యార్థులు కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయినప్పటికీ.. సెకండ్ ఇయర్ కొనసాగించవచ్చు. 2026 మార్చిలో జరిగే సెకండ్ ఇయర్ పరీక్షలతోపాటు ఫస్ట్ ఇయర్ ఫెయిలైన సబ్జెక్టులకు పరీక్షలు రాసి పాస్ కావొచ్చు. ఫెయిలైనందుకు ఎవరూ అధైర్యపడవద్దు. ఎవరో ఎగతాళి చేస్తున్నారని తొందరపడి ప్రాణాలు తీసుకోవద్దు. అలాంటి వారికి సరైన బుద్ధి చెప్పాలంటే.. మీరు 2026 మార్చిలో జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో అన్ని సబ్జెక్టులు క్లియర్ చేసి చూపించాలి. అదే నిజమైన గెలుపు..!

# దేవుని కోసం పనిచేసే వారికి ఆయన ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉంటాయి



రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్





**రాజేంద్రనగర్,జూన్16(సూర్యరేఖ)** దేవుని కోసం పనిచేసే వారికి మనుషుల నుంచి గుర్తింపు ఉన్నా లేకపోయినా,ఆయన ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉంటాయని రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు,రాజేంద్రనగర్ మన్నా చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ అన్నారు.రాజేంద్రనగర్ కిద్వాయి కాటేజ్ లో సోమవారం రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ మీటింగ్ తో పాటు పాస్టర్స్ ఫ్యామిలీస్ వన్ డే రిట్రీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ బైబిల్ సందేశాలను అందజేశారు.అనంతరం పాస్టరమ్మలకు మ్యూజికల్ చైర్స్ పోటీలను చిన్నారులకు,పెద్దలకు పాటల పోటీలను నిర్వహించారు.బ్రదర్ క్రిష్టఫర్ చెప్పిన కవితలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాస్టర్ మంగళారం ప్రేమకుమార్,బ్రదర్ ఎ.దానియేల్ చేత కేక్ కట్ చేసి వారి జన్మదిన వేడుకలను నిర్వహించారు.పాస్టర్ నెలటూరి రాజారం బైబిల్ గ్రంథంలోని కొత్త నిబంధన లో గల 27 పుస్తకాల నుంచి ఏ అధ్యాయం నుంచి ప్రశ్నలను అడిగిన టకీమని సమాదానం చెప్పి ఆయన కు బైబిల్ పై ఉన్న పట్టును తెలియజేశారు.కార్యక్రమంలో పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ కె.సుందర్ పాల్ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఇ.మనోహరం, ఉపాధ్యక్షుడు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కార్యదర్శి రెవరెండ్ ఎన్.రవికుమార్, కోశాధికారి రెవరెండ్ జాలిగం పాల్ పరమేశ్వర్ సభ్యులు రెవరెండ్ సురేశ్ రెవరెండ్ జె.పాల్ దేవరాజు, రెవరెండ్ డి.ఆనంద్ పాల్.రెవరెండ్ ఎన్.రాజారాంలు పాల్గొని ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు పాటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవరెండ్ గుంటి డానియేల్, రెవరెంట్ ప్రణీత్ బాబు రెవరెండ్ బట్టు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ సహకారం



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనా తీరు, కేబినెట్ సమావేశాల నిర్వహణ, ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన వెల్లడించిన వివరాలు తీవ్ర చర్చకు దారి తీశాయి. తన పార్టీ నిబద్ధతను, రాజకీయ ప్రత్యర్థులపై తన వైఖరిని స్పష్టం చేస్తూ.. మీడియా ప్రతినిధులతో జరిగిన చిట్ చాట్‌లో ఈటల కీలక వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పాలనా విధానం ఎలా ఉండేదో ఈటల రాజేందర్ తన అనుభవాలను పంచుకున్నారు. 'కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి పదిహేను రోజులకొకసారి తప్పనిసరిగా కేబినెట్ సమావేశం జరిగేది. మంత్రులుగా మేము తీసుకున్న చిన్నపాటి నిర్ణయాలను కూడా కేబినెట్ ముందు ఉంచండి, కేబినెట్ అనుమతి తీసుకోండి అని ఆయన మాకు పదేపదే సూచించేవారు' అని ఈటల గుర్తు చేసుకున్నారు. ఇది గత ప్రభుత్వంలో పాలనా వ్యవహారాల్లో పారదర్శకత, సమిష్టి నిర్ణయాలకు ప్రాధాన్యత ఇచ్చేవారనడానికి నిదర్శనంగా ఆయన చూపారు.కాళేశ్వరం ప్రాజెక్టు వంటి భారీ ప్రాజెక్టుల విషయంలోనూ ఇదే విధానం ఉండేదని ఈటల స్పష్టం చేశారు. 'కాళేశ్వరం మీద కూడా ప్రతీ చిన్న విషయాన్ని కేబినెట్లో కూలంకుషంగా చర్చించాము' అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న విచారణ, ప్రభుత్వాల మధ్య విమర్శల నేపథ్యంలో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కాళేశ్వరం అంశంపై తాను, కేసీఆర్, హరీష్ రావులు విచారణ కమిషన్ ముందు ఒకే మాట చెప్పామనడం సరికాదని, నాటి నిర్ణయాలు సమిష్టిగా తీసుకున్నవేనని ఈటల వివరించారు. కుంగిన పిల్లర్లను బాగు చేయించకుండా రైతుల నోట్లో మట్టి కొట్టవద్దని, మేడిగడ్డ బ్యారేజీని తక్షణమే పునరుద్ధరించి, రైతులకు భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈటల రాజేందర్ తన రాజకీయ వైఖరిని స్పష్టం చేస్తూ.. కేసీఆర్‌ను రాజకీయ ప్రత్యర్థిగానే చూస్తానని పునరుద్ఘాటించారు. 'భూలోకంలో నాకు నరకాన్ని చూపిన వ్యక్తి కేసీఆర్' అని బీఆర్ఎస్‌లో తన గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ ఎదురైతే నమస్కారం పెట్టే సంస్కారం తనకు ఉందని, అది తన వ్యక్తిగత గుణమని వివరించారు.తెలంగాణలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చే సత్తా ఉందని.. బీఆర్ఎస్‌తో విలీనం తమకెందుకని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదలను రేవంత్ టచ్ చేశారు.. అదే కాంగ్రెస్ పతనానికి పునాది వేసిందని ఆరోపించారు. 40 ఏళ్ల క్రితం పట్టా ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు ఇళ్లను కూల్చేస్తే ఎలా అని ప్రశ్నించారు. మరో 20 ఏళ్లపాటు కాంగ్రెస్‌కి ఓటేసే పరిస్థితి లేదంటూ ఈటల తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, కేంద్రం నుంచి అనేక ప్రాజెక్టులు తెలంగాణకు తీసుకువచ్చామని కిషన్‌రెడ్డి తరచుగా చెబుతుంటారు. టెక్స్‌టైల్ ప్రాజెక్ట్, జహీరాబాద్‌లోని ఇండస్ట్రియల్ పార్క్, పసుపు బోర్డు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటివి బీజేపీ కృషి వల్లనే వచ్చాయని, కాంగ్రెస్ మంత్రులు తమ వల్లనే వచ్చాయని చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఈటల మండిపడ్డారు. "మా వల్లనే వచ్చాయని చెప్పుకుంటున్నవారిని ఈడ్చి కొట్టాలి" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. హైదరాబాద్ మెట్రో నెక్స్ట్ ఫేజ్‌కు కేంద్రం సహకారం అందిస్తుందని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈటల రాజేందర్ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్రమైన వాదోపవాదాలకు అద్దం పడుతున్నాయి.

# లోకేష్ జీవితాన్ని చంద్రబాబు నాశనం చేశారు



**కర్నూలు :** తెలుగుదేశం పార్టీ ఎంతో తనకు ఎంతో గౌరవమని, తనకు చాలా మంది సన్నిహితులు ఆ పార్టీలో ఉన్నారని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ అన్నారు. అయితే టీడీపీ బాధ్యతల నుంచి చంద్రబాబు తప్పుకుని, యువనేత నారా లోకేష్‌కు బాధ్యతలు అప్పగించానలి ఏపీ సీఎంకు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సూచించారు. తన కుమారుడు లోకేష్ జీవితాన్ని చంద్రబాబు నాశనం చేస్తున్నారని, దయచేసి తాను చేసే సూచనను పాటించాలంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారుకర్నూలులో వక్ఫ్ బోర్డు, వక్ఫ్ భూముల గురించి జరిగిన కార్యక్రమంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాల్గొని ప్రసంగించారు. కుమారుడు, యువనేత నారా లోకేష్‌కు తెలుగుదేశం పార్టీని అప్పగించాలని ఏపీ సీఎం చంద్రబాబుకు అసదుద్దీన్ ఒవైసీ సూచించారు. లోకేష్ జీవితాన్ని ఎందుకు నాశనం చేస్తున్నారు, ఎలాగూ మీరు జూనియర్ ఎన్టీఆర్‌కు టీడీపీ పగ్గాలు అప్పగించే అవకాశం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూనియర్ ఎన్టీఆర్ పేరు ఎత్తడంతోనే అక్కడున్న వారు గట్టిగా అరవడంతో అసదుద్దీన్ షాకయ్యారు. జూనియర్ ఎన్టీఆర్‌కు అంత పాపులారిటీ ఉందా, నాకు తెలియదని వ్యాఖ్యానించారు. టీడీపీ పగ్గాలు ఎన్టీఆర్ చేపట్టే ఛాన్స్ ఉందా అన్నారు. 9 ఏళ్లు చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేశారు. విభజిత ఏపీకి సైతం 5 ఏళ్లు సీఎంగా సేవలు అందించారు. నీ కెరీర్‌లో చాలా చూశావు. ఇక నారా లోకేష్‌కు అవకాశం ఇవ్వాలి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నితీష్ కుమార్, కుమారస్వామి లాంటి వాళ్లకు పిల్లలపై ప్రేమ, వారి భవిష్యత్ కోరుకుంటే యువతకు అవకాశం ఇవ్వాలి. మా భూములు మా ఇష్టం, మాకు నచ్చింది చేసుకుంటాం. దానిపై మీకు హక్కు ఏముంది. మీ పిల్లలనే మీరు నమ్మనప్పుడు వక్ఫ్ బోర్డు లాంటివి ఏం నమ్ముతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ హిందుత్వ అజెండాతో వస్తే, చంద్రబాబు వస్తారా, నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరి వచ్చి మాకు మద్దతుగా నిలుస్తారా అని ప్రశ్నించారు. సెక్యూలరిజం పేరుతో చీప్ పాలిటిక్స్ చేయకూడదని సూచించారు. జగన్ మోహన్ రెడ్డి కనీసం మమ్మల్ని నమ్ముతామని అంటారు. వక్ఫ్ బోర్డులో మార్పులను వైసీపీ ఎంపీలు వ్యతిరేకించినందుకు వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు. వాళ్లు కనీసం మాకోసం మాట్లాడతారు. వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు ఉంటారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్య మతస్తులు ఉండకూడదు అని చంద్రబాబు, టీటీడీ చెబుతున్నాయి. అలాంటిది వక్ఫ్ బోర్డులో నాన్ ముస్లింలు ఇద్దరు ఎలా ఉంటారు. అయితే టీటీడీ బోర్డులో అన్య మతస్తులను ఎందుకు తొలగిస్తున్నారు. సెక్యూలరిజం ఎక్కడుందని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. హిందూ ఆలయాలు, బోర్డుల్లో అన్య మతస్తులు ఉండరాదని చెప్పే మీరు, వక్ఫ్ బోర్డుల్లో, మా దర్గా టీమ్స్ లో ముస్లిమేతరులు ఎందుకు ఉండాలి. హిందువులకో న్యాయం, ముస్లింలకు ఓ న్యాయమా అని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు.

# గాంధీ ఆసుపత్రి ని సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**సికింద్రాబాద్ :** గాంధీ ఆసుపత్రిలో ఇటీవల నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆసుపతిని సందర్శించారు. గత నెల రోజులుగా కరోనా కేసులు దేశవ్యాప్తంగా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోడీ ఆదేశాల మేరకు తెలంగాణలోని నోడల్ కేంద్రంగా ఉన్న గాంధీ ఆసుపత్రిని పరిశీలించారు. కరోనా సమయంలో గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటును పరిశీలించారు. అనంతరం గాంధీ ఆసుపత్రిలోని కొన్ని విభాగాలలో పెరుగుతూ రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గాంధీ ఆస్పత్రి వైద్య యంత్రాంగం నుండి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సూపరిండెంట్ రాజకుమారితో గాంధీ ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలు రోగులకు అందుతున్న వైద్య చికిత్సల గురించి చర్చించారు. ఇటీవల గాంధీ ఆసుపత్రిలో తాగునీటి సరఫరా సరిగా లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూపర్డెంట్ కు సూచించారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ నిర్వహణ లోపం లేకుండా సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిటీ స్కాన్, ఎమ్మారై యంత్రాలు పనిచేసే విధంగా చూడాలని రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని సూపరిండెంట్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానని స్పష్టం చేశారు.ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు గాంధీ ఆసుపత్రి వైద్య సిబ్బంది యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## మందాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గు వేసిన అధికారులు




**అందోల్,జూన్16(సూర్యరేఖ)** ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగతిన ఇండ్లు పూర్తి చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ ముదిరాజ్,రాజు ముదిరాజ్,లు అన్నారు.సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మందాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇందూర్ స్వప్న,బి.అనుషమ్మకు కొలతలుచేసి ముగ్గులు పోశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అనిల్ ముదిరాజ్,రాజుముదిరాజ్,లు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు రుణమాఫీ,రాజీవ్ యువవికాస్,సంక్షేమ పథకాలు పార్టీల కతీతంగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత,అనిల్ ముదిరాజ్,రాజు ముదిరాజ్, రాజేందర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కానరానిలోకాలకు వెళ్లిన ముదిరాజ్ ఆశకిరణం..

మైబత్పూర్ వెంకటరమణ



**అందోల్,జూన్16(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మైబాత్పూర్ రాయిపల్లి కృష్ణకు ఏకైక కుమారుడు వెంకటరమణ మృతిచేందడంతో తల్లిదండ్రులు లక్ష్మి,కృష్ణ కొడుకును కోల్పోవడంతో కుప్పకునిపోయారు వారి బంధువులు,స్నేహితులు,గ్రామ ప్రజలు చిన్నతనంలో ఒక మంచి మనసున్న చిరునవ్వుతో పలకరించే యువకున్ని కోల్పోయమని గ్రామస్తులు కన్నీరు మున్నీరు అయ్యారు కృష్ణ కొడుకు మరణ వార్త విని వివిధ మండలాల నుండి గ్రామాల నుండి వేల సంఖ్యలో అభిమానులు,బంధుమిత్రులు హాజరై సంతాపం తెలిపారు.వారి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని,వారి కుమారుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి వేడుకున్నారు.

## బిఎస్ఎన్ఎల్ చౌకైన రీఛార్జ్ ప్లాన్..

## రోజుకు 2జీబీ డేటా, 80 రోజుల వ్యాలిడిటీ..

**హైదరాబాద్ ;** ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడటానికి ప్రభుత్వ టెలికాం సంస్థ ఖాఔఒ ఒకదాని తర్వాత ఒకటి చౌకైన, ఎక్కువ ప్రయోజనాలతో కూడిన ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలోనే కంపెనీ ఇప్పుడు మరో కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ లో కాలింగ్, డేటా ప్రయోజనాలు ఉంటాయి. అంతేకాకుండా దాదాపు 80 రోజుల దీర్ఘకాల చెల్లుబాటుతో వస్తుంది. ఇప్పుడు ఈ బిఎస్ఎన్ఎల్ ప్లాన్ గురించి పూర్తిగా చూద్దాం.బిఎస్ఎన్ఎల్ కంపెనీ రూ. 485 ప్లాన్‌ను తీసుకొచ్చింది.ఈ ప్లాన్ లో ప్రతిరోజూ 2ఉః హై-స్పీడ్ డేటాను పొందొచ్చు. అంతేకాకుండా ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. అంటే రోజంతా కావలసినంత మాట్లాడవచ్చు. దీనితో పాటు బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ 100 ఉచిత ూఓూలను కూడా అందిస్తోంది. అంటే.. డేటా, కాలింగ్‌తో పాటు సాధారణ ూఓూలను కూడా పంపవచ్చు.ఈ బిఎస్ఎన్ఎల్ ప్లాన్ ఎక్కువ డేటాను ఉపయోగించేవారికి, రీఛార్జ్ ప్లాన్ చేసుకోవడానికి బడ్జెట్ దాదాపు రూ. 500 మాత్రమే ఉంటె ఈ ప్లాన్ ఉత్తమ ఎంపిక కావచ్చు. ప్రైవేట్ టెలికాం కంపెనీల ప్లాన్‌లో ఈ ప్రయోజనాలన్నింటినీ కోరుకుంటే కనీసం రూ. 600 ఖర్చు చేయాల్సి ఉంటుంది.

## కేసుల పేరుతో వేధింపులకు భయపడం

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం**

**జగిత్యాల లో ఎమ్మెల్సీ కవిత**

అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడితే భయపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. జగిత్యాల నవదుర్గ ఆలయం రెండో వార్షికోత్సవ వేడుకల సందర్భంగా మహిళలతో కలిసి కుంకుమ పూజలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరినీ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. పింఛన్లు పెంచలేదు.. మహిళలకు 2,500 ఇవ్వలేదు.. ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసిందన్నారు. హామీల అమలు పై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని తెలిపారు. మా పార్టీ అధినేత కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు లకు నోటీసులు ఇచ్చి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందని తెలిపారు. మొన్ననే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ విచారణ చేసిందని, ఈరోజు కేటీఆర్ ఏసీబీ విచారిస్తోందని తెలిపారు. మేం వేధింపులకు భయపడే వాళ్ళం కాదు.. కేటీఆర్ విచారణకు హాజరయ్యారని చెప్పారు. కేటీఆర్ విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ భవన్ తాళం వేయడం దుర్మార్గమన్నారు. మా కార్యకర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణమని తెలిపారు. మా పార్టీ లోపాలను సవరించుకుంటాం.. మా మీద ఎవరైనా దాడికి వస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటామని తెలిపారు.

# ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్,జూన్16 (సూర్యరేఖ)** రాబోయే వర్షాకాలం నేపథ్యంలో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం శారదానగర్ ప్రగతినగర్ లలో నిర్వహించారు. స్థానిక పరిసరాల్లో నిత్యం పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. కాలనీవాసులు శానిటేషన్ విభాగం అధికారులు నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని స్పెషల్ డ్రైవ్ సానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శానిటేషన్ డిఈ చందన తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం డి.ఈ. చందన అమ్మాన వెంకటరెడ్డి కాపర్తి మోహన్, బాలరాజు యాదవ్,బొబ్బల వెంకట్ రెడ్డి,రానా ప్రతాప్ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ







ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జూన్16 (సూర్యరేఖ)** ఉప్పల్ గాంధీనగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సోమవారం ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఉప్పల్ లోని గాంధీనగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలను సోమవారం పంపిణీ చేసి మాట్లాడారు. అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యపైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు దుస్తులను పాఠశాలకు చేరాయన్నారు. విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. ఉప్పల్ లో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం,విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బదులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు. ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు రూ.2 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు పూస అశోక్,సీనియర్ ఉపాధ్యాయుడు పున్న శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్,లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,ప్రేమ్ అలుగుల అనిల్ కుమార్,అల్వాల్ భాస్కర్ జనగాం రామకృష్ణ, నాగారం వెంకటేష్ కుశంగుల సతీష్ ముదిరాజ్, వెంకటేష్ సెట్ ప్రశాంత్ రెడ్డి,బజార్ నవీన్ గౌడ్, బొడిగె మల్లేష్, మోహన్,వంశిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ బొంతు రామ్మోహన్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతల





**ఉప్పల్,జూన్16 (సూర్యరేఖ)** టీపీసీసీ ఉపాధ్యక్షులుగా డాక్టర్ బొంతు రామ్మోహన్ నియమితులైన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ఆయన నివాసంలో కలిసి బొంతు రామ్మోహన్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.ఏ.జలీల్ పాషా మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ తొలి మేయర్ గా బొంతు రామ్మోహన్ చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియమించినందు కు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో సేవ చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని బొంతు రామ్మోహన్ కు టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియామకమే ఒక ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఖర్గే ల సారధ్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వెల్లడించారు. సామాజిక ప్రాతిపదికన టిపిసిసి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం పార్టీకి శుభదాయకమని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.మొయినుద్దీన్,కిరణ్, అంజయ్య,చెంచులు అఫ్జల్, మున్నన్ వహీద్, సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం మూడవ ఫేజ్ దోస్త్ దరఖాస్తులు ప్రారంభం..




**ఉప్పల్,జూన్ 16(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్లకోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫలితాలలో ఉత్తర్ణులైన విద్యార్థులను, ఇప్పటిదాకా దోస్త్ ద్వారా డిగ్రీలోకి అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోనివారు లేదా ద్వారా జూన్ 19వ తేదీలోపు చేసుకోవాలని కోరారు. దరఖాస్తుదారులకు 20వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. బిఏ,బికాం,బిఎస్సీ ఎంపిసి,బిజెడ్సి మొదలైన అన్ని గ్రూపులలో చేరుటకు అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని డిగ్రీ అడ్మిషన్ల దోస్త్ సమన్వయకర్త జె.విశ్వనాథ్ కుమార్ తెలిపారు. ఓపెన్ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు కూడా అర్హులేనని తెలిపారు. ఉప్పల్ కూరగాయల మార్కెట్ దగ్గర గల కళాశాలకి వచ్చి 8985927019, 9347046388,8686939844 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం..



**నిజాంపేట,జూన్16(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలోని ఒక వెయ్యి 31 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. నిజాంపేట మండల కేంద్రంతో పాటు నస్కల్,కల్వకుంట గ్రామాల్లోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ చేపట్టామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల పండించే పంటలపై చీడపీడలకు సంబంధించి శాస్త్రవేత్తల ద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, మౌనిక కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి,రిషికేష్,ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలి..

**యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జగన్**

**ప్రైవేట్ స్కూళ్ల వైపు చూడని ఎంఈఓ**

**ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి..**



**నిజాంపేట,జూన్16(ఆంధ్రప్రభ)**కనీస వసతులు లేని ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలని యుఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా అధ్యక్షుడు జగన్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసి మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్య హక్కుచట్టాన్ని అమలు చేయకుండా ఇష్ట రాజ్యాంగ ప్రైవేట్ స్కూళ్ళు నడుస్తున్నాయని ఆయన మండిపడ్డారు. డొనేషన్, అడ్మిషన్ యూనిఫామ్,నోట్ బుక్స్ ఇతర కారణాలతోటి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఫీజుల లిస్టు స్కూల్ ఆవరణలో లేకుండానే ఇష్టం వచ్చినట్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫిట్నెస్ లేని బస్సులను అధికారులు సీజ్ చేయాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్క వస్తువులపై తమ స్కూల్ పేరు వాడుతూ ఒక వ్యాపారంగా తీసుకొస్తున్నారని పరిమిషన్ లేకుండా స్కూల్ నోట్ బుక్స్ అమ్ముతున్న ప్రైవేట్ స్కూళ్ళపై మండల విద్య అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.

# భావితరాల కోసం మొక్కలు నాటుదాం

**పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత..**
**జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,జూన్15(సూర్యరేఖ)** భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎర్రబోడ ప్రభుత్వ పాఠశాల,సంజీవ హిల్స్ లో తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ. కాలుష్యరహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు విరివిగా పెంచాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వై.శ్రీధర్ అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉపయోగపడుతుందన్నారు. మొక్కలు నాటుదాం పచ్చదన అభివృద్ధిని భవిష్యత్తు తరాలకు అందిద్దామని ఆయన అన్నారు. ఇంటి పరిసరాల్లో పండ్లు,పూలు నీడనిచ్చే మొక్కలను విరివిగా పెంచాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటేనే భావితరాలకు మనుగడ ఉంటుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని,పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. మొక్కలు నాటుతూ పర్యావరణంలో భాగస్వాములు కావాలని కోరారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించడం మన కర్తవ్యమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనిత రెడ్డి,బొక్క బాల్ రెడ్డి,కోరని సదానంద్,సత్యనారాయణ ముదిరాజ్,హరికిషన్ జి,సోల్కర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,మల్లేష్ చారి వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి,సిద్దేశ్వర్,సురేందర్, వేణు స్వప్న రెడ్డి యాదయ్య,విజయ్ యాదవ్ రాజశేఖర్ రెడ్డి,పవన్,హరి,నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ క్రీడా పాఠశాలలో అడ్మిషన్ కొరకు మండల స్థాయి సెలక్షన్ లు

**మండల విద్యాధికారి యాదగిరి..**



**నిజాంపేట,జూన్16(సూర్యరేఖ)** తెలంగాణ క్రీడా పాఠశాలలో నందు 4వ తరగతిలో అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి సెలక్షన్ 18-6-2025 నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి యాదగిరి అన్నారు. ఇందులో సెలెక్ట్ అయిన వారిని జిల్లా సెలక్షన్ కు పంపడం జరుగుతుందన్నారు. ఇందులో పాల్గొననుకునే వారు మూడవ తరగతి చదివిన ప్రోగ్రామ్స్ రిపోర్ట్,పుట్టిన తేదీకి సంబంధించి 1-9-2016 నుండి 31- 8 -2017 మాత్రమే ఉండాలని ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న బోనోఫైడ్,ఆధార్ కార్డు జిరాక్స్,క్యాస్ట్,బర్త్ సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఆరు ఫోటోలు అందించాలన్నారు. పూర్తి వివరాల కొరకు మండల విద్యాధికారి 9666635300 లేదా ప్రవీణ్ పిడి 99516 87769 సంప్రదించాలన్నారు.

## భగాయత్ డీమార్ట్ నుండి జెర్సీ వెళ్లే రోడ్డును వెంటనే బాగు చేయండి

**ఉప్పల్ డివిజన్ సిపిఎం కార్యదర్శి గుంటోజు భీష్మాచారి**



**ఉప్పల్,జూన్ 16 (సూర్యరేఖ)** ఉప్పల్ బాగాయత్ డీమార్ట్ నుండి జెర్సీకి వెళ్లే రోడ్డును బాగుపరచాలని ఉప్పల్ డివిజన్ సిపిఎం కార్యదర్శి గుంటోజు భీష్మచారి,జిహెచ్ఎంసి,ఐలా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ సర్కిల్ భగాయత్ ఐడిఏ ఉప్పల్ ప్రాంతం నందు అవసరం నిమిత్తం అనేక వందనల వాహనాలు వెళ్తుంటాయని, అంతర్గత ప్రధాన రహదారి జెర్సీ వద్ద రోడ్డు బాగా లేకపోవడంతో వాహనదారులు బాటసారిలు విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా వర్షం వచ్చినప్పుడు ఎటు వైపు వెళ్ళాలో అర్థం కాక వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కంపెనీలలో పనిచేసే మహిళలు రోడ్డు ఉందా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. చాలాసార్లు జిహెచ్ఎంసి అధికారులకు,ఐలా అధికారులకు తెలియజేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం వచ్చింది కాబట్టి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ దారిని వెంటనే బాగు చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు బాగు చేయని పక్షంలో జిహెచ్ఎంసి,ఐలా కార్యాలయాలను ముట్టడిస్తామని గుంటోజు భీష్మ చారి హెచ్చరించారు.

## సింగరేణి సీఅండ్ ఎండిని కలిసిన రివల్యూషన్ యూత్..

**మునీర్ పేరిట అవార్డులు అందించి, విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి..**



**మంచిర్యాల,జూన్16(సూర్యరేఖ)**కనీస వసతులు,స్వేచ్ఛ సమానత్వం కోసం హక్కుల గొంతుకగా తన గళం వినిపించిన సీనియర్ పాత్రికేయులు దివంగత మునీర్ విగ్రహం ఏర్పాటు చేయాలని,అలాగే గని కార్మికులకు అందించే అవార్డులు మునీర్ పేరిట అందించాలనీ మందమర్రి రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అనిల్ భగత్, ఉపాధ్యక్షుడు అక్బర్ లు కోరుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ సిఎండిని బలరాం నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. సోమవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సిఎండిని కలిసి వినతి పత్రం అందించిన అనంతరం వారు మాట్లాడుతూ...కోల్ బెల్ట్ లో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలతో నల్ల నేలలో నెలకొన్న సామాజిక సమస్యలపై అక్షర రూపం ఇస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు ప్రతి సంవత్సరం అందించాలని కోరామని తెలిపారు. మునీర్ మృతి సమాజానికి తీరని లోటు అని,మునీర్ విగ్రహం ఏర్పాటు కోసం త్వరలో కోల్ బెల్ట్ లో మునీర్ అబిమానులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు జర్నలిస్టులు అనిల్ భగత్,అక్బర్,లు తెలిపారు. బండ కింద బ్రతుకులకు బరోసా ఇచ్చిన మునీర్ మృతి నల్ల నేలకు తీరని లోటు అని సింగరేణి చరిత్రలో మునీర్ ప్రజల హృదయాలో సజీవంగా ఉంటారని,సీనియర్ పాత్రికేయులు మునీర్ జర్నలిస్టులకు ఆదర్శం అని బలరాం నాయక్ అన్నారు. సీ అండ్ ఎండీనీ కలిసిన వారిలో ప్రవీణ్,సాయి దీపక్,జాఫర్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ...



**నిజాంపేట,జూన్16(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన టంకరి భారతి,కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో సోమవారం గ్రామ కార్యదర్శి నర్సింలు, మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణానికై ముగ్గు పోయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు నిర్మించాలనే కృచనిత్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడం శుభసూచకమన్నారు. ఇండ్లు లేని వారికి ఇండ్ల నిర్మాణానికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు నిజాంపేట మండల గ్రామ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు,మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,గ్రామ అధ్యక్షుడు కొమ్మటబాబు, గరుగుల శ్రీనివాస్,శ్రీధర్ బ్యాగరి చంద్రం,టంకరి లక్ష్మణ్, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన..



**నిజాంపేట,జూన్16(సూర్యరేఖ)** మండల కేంద్రంలో నూతనంగా ఆరు మినీ ట్యాంకులకు భూమి పూజ చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామపంచాయతీ పరిధిలో మినీ ట్యాంకులకు శంకుస్థాపన చేయడం జరిగిందని మినీ ట్యాంకులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొమ్మట బాబు,వై.వెంకటేశం,గరుగుల శ్రీనివాస్,పర్ష గౌడ్ బాగులు తిరుపతి నాగ రాజు,లక్ష్మణ్, అశోక్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి మినీ మహీంద్రా ట్రక్ బోల్తా..





**నిజాంపేట,జూన్16(సూర్యరేఖ)** అదుపుతప్పి మహేంద్ర మినీ ట్రక్ బోల్తా పడిన సంఘటన నిజాంపేట మండల కేంద్రంలోని గడిం చెరువు కట్ట వద్ద సోమవారం చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉల్లిగడ్డ వ్యాపారి రవి నిజాంపేట నుండి కాసింపూర్ కు వెళ్తున్న క్రమంలో చెరువు కట్ట మూలమలుపు వద్ద ఎదురుగా వాహనం రావడంతో అదుపుతప్పి మినీ ట్రక్ కట్టకింద పడడం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమి జరగలేదు. రోడ్డు చిన్నగా ఉండడం గడిం చెరువు కట్ట ఇరువైపులా ముళ్ళ పొదలు ఉండడంతో మూల మలుపుల వద్ద ఏ వాహనం వస్తున్న కనిపించకపోవడంతోనే నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు కట్టకు విరువైపులు ఉన్నటువంటి ముళ్ళ పొదలను తొలగించేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు గ్రామస్తులు కోరుతున్నారు.

# ‘సూర్యరేఖ’రిపోర్టర్ దొడ్లే సంతోష్ ను ఘనంగా సన్మానించిన తాజా మాజీ జెడ్పిటిసి





**శివంపేట,జూన్16(సూర్యరేఖ)** శివంపేట్ మండల కేంద్రంలో తాజా మాజీ జెడ్పిటిసి సూర్యరేఖ రిపోర్టర్ దొడ్లే సంతోష్ ముదిరాజ్ ను ఆయన జన్మదిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇలాంటి జన్మదిన వేడుకలను మునుముందు సంతోషంగా జరుపుకోవాలని,మీ పత్రిక సేవలు ఎల్లప్పుడూ మాకు అందించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఎంజి యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# శోభనకాలనీ ఉద్యానవనంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





## రూ.3.60 లక్షలతో ఉద్యానవనంలో అభివృద్ధి పనులు ..

**ఉప్పల్,జూన్ 16 (సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ శోభన కాలనీలో రూ.3.60 లక్షలతో ఉద్యానవనంలో చేపట్టే అభివృద్ధి పనులను కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. శోభనకాలనీ ఉద్యానవనంలో పచ్చదనం పెంపొందించడంతోపాటు పూల మొక్కలు,పచ్చని గడ్డి,గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. డివిజన్లోని అన్ని పార్కుల అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పరుస్తున్నట్లు పేర్కొన్నారు.పార్కుల్లో హాల్లో దగ్గరమైన వాతావరణం ఏర్పడేలా అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు సత్యనారాయణ, నారాయణరెడ్డి,లక్కిరెడ్డి,బిజెపి నాయకులు సుమన్, రంగరవి,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార సాధనకు బీసీలంతా ఐక్యంగా కలిసి పనిచేయాలి






## నేరెళ్ల దేవేందర్.

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్16(సూర్యరేఖ)** రాజకీయాలకు అతీతంగా బీసీలను ఐక్యం చేసి చైతన్య పరచడం కోసమై సబ్జిమండి గంగపుత్ర సంఘం కార్యాలయంలో సబ్జిమండి గంగపుత్ర సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మన ఆలోచన సాధన సమితి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు నేరెళ్ల దేవేందర్ పాల్గొని వారి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ గావించడం జరిగినది.ఈ సందర్భంగా నేరెళ్ల దేవేందర్ మాట్లాడుతూ...బిసి నాయకుడు కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో ఏప్రిల్ 15న హైదరాబాద్ లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావం జరిగిందని తెలిపారు.సామరస్య వాతావరణంలో శాంతి యుతంగా మన హక్కులు సాధించుకునేందుకు చైతన్యవంతులమై సమిష్టిగా రాజ్యాధికార దిశ వైపు అడుగులు వేసే ప్రయత్నంలో భాగంగా ప్రతి బస్తీకి ఈ ఆలోచన చేరవేస్తున్నామని, ఇందుకు బిసి సమాజాల నుండి మంచి స్పందన లభిస్తున్నదని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పుడు బీసీలు,తమ వాటా తమకు కావాలని అడిగే స్థాయికి వచ్చారని,బీసీలు రాజ్యాధికారానికి రావడం అనివార్యమైన పరిస్థితులు ఉన్నాయని,ఈ లక్ష్య సాధనకు బీసీ లంతా ఐక్యంగా కలిసి పనిచేయాలని సూచించారు.బిసిలు అగ్రకుల నాయకుల వెనకాల తిరిగే అలవాటు నుండి బయటపడాలని,అందుకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మన సత్తా చూపాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఆనందిసి వేణు బాబు సలహాదారులు జి.శివరత్నం,ఎ.విజయ్ కిషోర్ జి.నిరంజన్,బాబు,తదితర గంగపుత్ర సంఘం పదాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో కేటీఆర్ తో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూన్16 (సూర్యరేఖ)**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని నిర్విరామంగా ప్రజల తరపున పోరాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ వారి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా మరో మారు ఫార్ములా ఈ అంశంలో కేటీఆర్ కి ఏసీబీ నోటీసులు ఇచ్చిన కారణంగా విచారణకు హాజరు అవుతున్న సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి మద్దతు ప్రకటించారు.



## తిరుమల తిరుపతి శ్రీవారిని దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల కుటుంబ సభ్యులు





**ఉప్పల్,జూన్16 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాం డింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని సోమవారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వారి ఆశీస్సులు పొందామని, తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజల పై ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్,హరీష్‌రావు, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిల పై ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్టు తెలిపారు.

## బల్కంపేట ఎల్లమ్మ తల్లికి ప్రత్యేకపూజలు చేసిన చంటిబాబు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్16(సూర్యరేఖ)** గోల్కొండ జగదాంబ మహంకాళి దేవాలయ బోనాల ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొండేపూడి చంటి బాబు పాలకవర్గంతో బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భముగా చంటి బాబు మాట్లాడుతూ...కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా భక్తుల పూజలు అందుకుంటున్న గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారి దర్శనానికి బోనాలు సమర్పించడానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికావద్దనే ఆలోచనతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.బల్కంపేట ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న వారిలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆకుల చెంద్రశేఖర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి..

### కార్పొరేటర్ శాంతి సాయిజనశేఖర్



**ఉప్పల్,జూన్ 16 (సూర్యరేఖ)** నాచారం డివిజన్లో దోమల సమస్య తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నాచారం కార్పొరేటర్ శాంతిశేఖర్ ఎల్బీనగర్ జోన్ ఎంటమాలజీ ఎస్.ఈకి విజ్ఞప్తి చేశారు.ఎల్బీనగర్ జోన్ ఎంటమాలజీ ఎస్ ఈ.గా బాధ్యతలు తీసుకున్న మాధవరెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతిసాయిజెన్ శేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాచారం పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తక్షణమే తొలగింపు కొరకు జోనల్ కమిషనర్ ఇదివరకే హామీ ఇవ్వడం జరిగిందని,అడిషనల్ కమిషనర్ పంకజ కూడా చెరువులోకి నీళ్లు రాగానే ఎఫ్ టిసి యంత్రం ని పంపిస్తానని చెప్పడం జరిగిందని తెలియజేశారు. ఎఫ్ టిసి యంత్రం రాగానే చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క పూర్తిగా తొలగించాలని ఎంటమాలజీ ఎస్సీకి కార్పొరేటర్ సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, ఎంటమాలజీ ఏ.ఈ.రమేష్,సూపర్వైజర్ నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

జనరల్ మేనేజర్ జి.దేవేందర్

**మందమర్రి,జూన్16(సూర్యరేఖ)** సింగరేణి ఉద్యోగులు ప్రతి రోజు యోగా సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఏరియా జిఎం జి దేవేందర్ ఆకాంక్షించారు.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆధ్వర్యంలో ఏరియాలోని జీఎం కార్యాలయంలో సోమవారం యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జిఎం జి.దేవేందర్ పాల్గొని యోగ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...ఉద్యోగులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సింగరేణి సంస్థ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఆధునిక జీవన శైలిలో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక శారీరక రుగ్మతలకు గురవుతున్నారని,ప్రతి రోజూ ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించి యోగ సాధన చేయాలని తద్వారా ఆరోగ్యంతో పాటు



మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే ఇమ్యూనిటీ పెరగడంతోపాటు ఇన్ఫెక్షన్స్ సోకకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్,ఏఐటియుసి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి.రమణ,సివిల్ డిజిఎం రాము,ఐఈడి ఎస్ఈ కె. కిరణ్ కుమార్,డివైపిఎం ఆసిఫ్,అటవీ అధికారి రమణారెడ్డి,ఐటి డిప్యూటీ మేనేజర్ రవి,జిఎం కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ చెన్నకేశవ దేవాలయంలో బోరును ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జూన్15 (సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గం కాప్రా ఓల్డ్ విలేజ్ లోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో దేవాలయ ధర్మకర్తల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజుశివమణి ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో నీటి సమస్యతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకుని దాతల సహకారంతో నూతన బోరు వేయించిన దేవాలయ కమిటీ దీంతో దేవాలయంలో నీటి సమస్య తీరిందని అన్నారు.ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలకు ఎల్లవేళలా ఏసమస్య ఉన్న పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు.పదవులు శాశ్వతం కాదని,పదవి లేకున్నా ప్రజల్లో ఉండి ప్రజా సేవలో పాలుపంచుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓ.కృష్ణమాచార్యులు,మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు,కొత్త అంజి రెడ్డి,ఏఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,జిల్లా ఏఎంసీ డైరెక్టర్ పూర్ణయాదవ్ మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ క్లర్క్ శ్రీనివాస్ గౌడ్,శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ధర్మకర్తలు బాబురావ్ పడమటి మల్లారెడ్డి,నరేందర్ గౌడ్,జి.సత్యనారాయణ,యు. వినోద్,ఆలయ ప్రధానార్చకులు రవిమూర్తిశర్మ, కాంగ్రెస్ నాయకులు రాకేష్ యాదవ్,భూపాల్ రెడ్డి,టి. శ్రీహరి,అజిజ్,సంతోష్ చారి,సుంకు శ్రీకాంత్ రెడ్డి, పవన్ కుమార్,శ్రీకాంత్ గౌడ్ సతీష్ యాదవ్, రాజశీలన్ రాజు షాబుద్దీన్ కే.రాజు,మురళి, తోటకూర శ్రీకాంత్ కమలాకర్ సోమనాధ్,కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, ఇమ్రాన్,నాగరాజ్ యాదవ్ ఆకుల సంతోష్, నాగరాజు గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# లంగర్ హౌస్ చెరువు,మూసీ నదిలో గుర్రపు డెక్క తొలగించి, దోమల సమస్య పరిష్కరించాలని కమిష్నర్ కు వినతి

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్16(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు దొమ్మాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బృందం జిహెచ్ఎంసి కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలసి లంగర్ హౌస్ చెరువు మూసీనదిలో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి డివిజన్ పరిధిలోని చాలా ప్రాంతాలల్లో దోమల సమస్య తీవ్రంగా ఉన్నదని దీనిపై చర్యలు తీసుకొవాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ. లంగర్ హౌస్ చెరువు,మూసినదిలో గుర్రపు డెక్క విపరీతంగా పెరగడం వల్ల లంగర్ హౌస్ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉన్నదని రాత్రి అయితే కంటి మీద కునుకకు లేకుండా ఉంటుందన్నారు.దోమల కారణంగా విష జ్వరాలు ప్రబలుతున్నాయని,ఈ విషయమై గతంలో కూడా అధికారులకు వివరించడం జరిగినా కానీ ఇప్పటివరకు మా సమస్యకు పరిష్కారం కాలేదన్నారు.లంగర్ హౌస్ చెరువును స్వయంగా నగర మేయర్ విజయలక్ష్మి దత్తత కూడా తీసుకున్నారని దత్తత తీసుకున్న చెరువును కూడా శుభ్రంగా ఉంచకపోవడంతో ప్రజలు అనేక వ్యాధులకు గురి అవుతున్నారు. ఇకనైనా యుద్ధ ప్రాతిపదికన యంత్రాల సహాయంతో గుర్రపుట్టిక్కును తొలగించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాలని




కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నేతలు ఇంద్రసేనారెడ్డి పూర్ణచందర్రావు,నాగేంద్ర ప్రకాష్ రెడ్డి ఆమంచి శ్రీకాంత్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ పాఠశాలలో ప్రవేశానికి మండల స్థాయి ఎంపిక పోటీలు..

**మందమర్రి,జూన్16(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ హాకీంపేట్, కరీంనగర్,ప్రభుత్వ క్రీడ పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయి పోటీలను ఈ నెల 18న పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి దత్తుమూర్తి తెలిపారు.సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని ఉండాలని దరఖాస్తు ఫారం పోటీలు జరిగే రోజున వెంట తీసుకొని రావాలని సూచించారు. మూడవ తరగతి పూర్తి చేసిన విద్యార్థత ప్రోగ్రెస్ రిపోర్టు, జనన ఆధార్ కుల ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 01.09.2018 నుండి 31.08. 2017 మధ్య జన్మించిన వారై ఉండాలని,ఎత్తు బరువుతో పాటు ఏడు శారీరక పరీక్షల్లో 15 మార్కులు పైన వచ్చిన విద్యార్థిని విద్యార్థులు అర్హులని,ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కలెక్టరేట్ లో మొక్కను నాటిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..



**కామారెడ్డి,జూన్16(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఐఏఎస్ నేటితో కామారెడ్డి జిల్లాలో బాధ్యతలు చెప్పటి ఒక సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా కలెక్టరేట్ కార్యలయ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, జిల్లా అధికారులు,టిఎన్జిఓఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ.




**కామారెడ్డి,జూన్16(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా,జిల్లా కలెక్టర్ ఆశిష్ షాంగ్వాన్ యోగా సోమవారం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జూన్ 21వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు కామారెడ్డి పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు జరుగనున్నట్లు తెలిపారు.అధికారులు, ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు,పత్రికా విలేకరులు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)విక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) చందర్,ఆర్డిఓ వీణ,డిఎంహెచ్ఓ చంద్రశేఖర్,ఆయుష్ నోడల్ ఆఫీసర్ డా.వెంకటేశ్వర్లు ప్రకృతి వైద్యాధికారి డా. దేవయ్య,ఆయుష్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ ఆకుల శ్రీకాంత్, ఎన్ఎచ్ఎమ్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పద్మజ, యోగా శిక్షకులు లింగమూర్తి,తదితర జిల్లా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా మాసశేఖర్

ప్రధాన కార్యదర్శిగామంచినీళ్ళ శ్రీనివాస్



**ఉప్పల్,జూన్16 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం చిలుకానగర్ డివిజన్లోని మాల సంక్షేమ సంఘం భవనంలో నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు.చిలకనగర్ మాల సంక్షేమ సంఘం కోర్ కమిటీ సభ్యులుగా కోంద్ర రాములు,పడిగం రామ్ నరసయ్య,నక్క సుందర్ ,కొంగర రామ చంద్రం ఎన్నుకున్నారు అనంతరం సంఘం నూతన అధ్యక్షులుగా మాస శేఖర్,ప్రధాన కార్యదర్శిగా మంచినీళ్ల శ్రీనివాస్, కోశాధికారిగా కొంద్ర కనకరాజు ఉపాధ్యక్షులుగా అనుముల వీరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవుళ్ళ పురుషోత్తం పొడి శెట్టి కృష్ణ,రామకృష్ణ అల్లూరి థామస్,బెజ్జం రవికుమార్ మాస దామోదర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు వరి వేస్తే..ఉరే అన్నాడు ఓ పెద్దాయన

పెద్దమనిషి తన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు..
వరి దిగుబడిలో ఇవాళ పంజాబ్ ను అధిగమించి తెలంగాణ నంబర్ వన్ గా ఎదిగింది..
బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సర్పంచ్ ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి..
గత సీఎం కేసీఆర్ అందినకాడల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టాడు..
ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు..
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**రాజేంద్రనగర్,జూన్16(సూర్యరేఖ)** గతేడాది తెలంగాణ రైతుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రైతు వేదికల్లో రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.గతంలో ఓ పెద్దమనిషి వరి వేస్తే..ఉరి వేసుకున్నట్లే అని ఆనాడు చెప్పినట్లు సీఎం గుర్తు చేశారు.రైతులను వరి వేయొద్దని చెప్పిన పెద్దమనిషి తన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారని చెప్పారు. తన ఫామ్ హౌస్ లో పండించిన వరి పంటను క్వింటాల్ కు రూ.4 వేల చొప్పున అమ్ముకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు దొడ్డు బియ్యం తినట్లేదు, ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యాన్ని పక్కదారి పట్టిందని,సన్న బియ్యం తినే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రాష్ట్రానికి సరిపడా సన్నబియ్యం కావాలంటే సన్నవడ్ల సాగును ప్రోత్సహించాలని భావించి, క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తూ సన్నవడ్ల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.మన రైతులు పండించిన సన్నవడ్లే సన్నబియ్యంగా పేదల కడుపు నింపుతోందని అభిప్రాయపడ్డారు.వరి దిగుబడిలో ఇవాళ పంజాబ్ ను అధిగమించి తెలంగాణ నంబర్ వన్ గా ఎదిగిందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సర్పంచ్ ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని తను సీఎం అయ్యేనాటికే సర్పంచ్ ల పదవీకాలం ముగిసిపోయిందని గుర్తు చేశారు.గత సీఎం కేసీఆర్ అందినకాడల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని దుయ్యబట్టారు.ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేదని పరిస్థితి,రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించలేని పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని విమర్శించారు. ఇప్పటివరకు ఈ ప్రభుత్వం రైతు కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీ చేయలేకపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే చేసి చూపించామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పరిశ్రమలు,ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,కార్మిక శాఖ మంత్రి వివేక్,పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి,ఎస్టి ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్,తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి,రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.కోదండ రెడ్డి,రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాదంతోనే ప్రభుత్వం ఏర్పాటు





## రైతు నేస్తంలో రైతు భరోసా నిధుల విడుదల..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మందమర్రి,జూన్16(సూర్యరేఖ)** ఎమ్మెల్యేగా గెలవాలన్నా,పార్లమెంటుకు వెళ్లాలన్న, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతు ఆశీర్వాదమే లేకపోతే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాన్ని సిఎం ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 1600ల రైతు వేదికల్లో రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి ప్రోగ్రాం చేపట్టారు. ఈ సందర్భంగా మందమర్రి మండలంలోని శంకరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల సండ్రోన్ పల్లి,బోక్కలగుట్ట రైతు వేదికలలో మండల రైతులు పాల్గొని దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా నిర్వహించిన ప్రసంగ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.ఈ వేదిక ద్వార రైతు భరోసా నిధులను సీఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కి అన్నదాతలకు నిధులు జమచేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రానున్న ఏడు రోజుల్లో రైతు భరోసా ను రైతుల ఎకౌంట్లో నిధులు జమ చేస్తామని సిఎం తెలిపారు.ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా సరే రైతులు ఇబ్బందులు పడకూడదని రైతు భరోసా నిధులు ఇస్తున్నామని ప్రత్యక్ష సభా వేదికగా ప్రకటించారు.గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ కొందరికి చుట్టంగా మారిందని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. సర్పంచుల కు బిల్లులో పెండింగ్ పెట్టింది గత ప్రభుత్వమేనని అందిన కాడల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులోకి నెట్టారని,ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజార్చారని మండిపడ్డారు.రైతును రాజుగా చేయడమే కాదు వ్యవసాయాన్ని పండగ చేసేందుకు ఉక్కు సంకల్పాన్ని తీసుకున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఇతర ఆహార ధాన్యాల పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్,మండల తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ,వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సైండ్ల కనకరాజు, ఉద్యానవన అధికారి కళ్యాణి, రైతులు కమల మనోహర్ రావు ఎగుడ రాయమల్లు, భారతపు తిరుపతి అన్నం మధునయ్య,కొట్రాంగ్ శ్రీనివాస్ మహేందర్ రెడ్డి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పోలీస్ స్టేషన్లను సందర్శించిన మెదక్ జిల్లా ఎస్పీ



**మెదక్,జూన్16(సూర్యరేఖ)** అల్లాదుర్గ్,పెద్ద శంకరంపేట్,రేగోడ్,టేక్మాల్, పాపన్నపేట్ పోలీస్ స్టేషన్ల ను ఆకస్మికంగా మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్ల చుట్టూ పరిసర ప్రాంతాలను,సీజ్ చేసిన వాహనాలను,రిసెప్షన్ రికార్డ్స్,రైటర్ రూమ్,లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించేలా చూడాలన్నారు.సీసీ కెమెరాల పని తిరు గురించి సంబంధిత ఎస్ హెచ్ఒ,లను అడిగి తెలుసుకున్నారు.డ్రగ్స్ దాని ప్రభావం,సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆన్లైన్ గేమ్స్,ఆన్లైన్ బెట్టింగ్,జూదం,పేకాట,వంటి వాటిపై నిఘా పెంచాలని ఈ సందర్భంగా సూచించారు.అదే విదంగా ఇసుక,పిడిఎస్ రైస్,అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ల లో రికార్డ్స్,సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.పోలీస్ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు.సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.బ్లూ కోట్స్,పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్లో సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆనాడు వరి వేస్తే..ఉరే అన్నాడు ఓ పెద్దాయన

పెద్దమనిషి తన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు..
వరి దిగుబడిలో ఇవాళ పంజాబ్ ను అధిగమించి తెలంగాణ నంబర్ వన్ గా ఎదిగింది..
బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సర్పంచ్ ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి..
గత సీఎం కేసీఆర్ అందినకాడల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని
రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టాడు..
ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు..
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రాజేంద్రనగర్,జూన్16(సూర్యరేఖ)** గతేడాది తెలంగాణ రైతుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రైతు వేదికల్లో రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.గతంలో ఓ పెద్దమనిషి వరి వేస్తే..ఉరి వేసుకున్నట్లే అని ఆనాడు చెప్పినట్లు సీఎం గుర్తు చేశారు.రైతులను వరి వేయొద్దని చెప్పిన పెద్దమనిషి తన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారని చెప్పారు.తన ఫామ్ హౌస్ లో పండించిన వరి పంటను క్వింటాల్ కు రూ.4 వేల చొప్పున అమ్ముకున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజలు దొడ్డు బియ్యం తినట్లేదు, ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యాన్ని పక్కదారి పట్టిందని,సన్న బియ్యం తినే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రాష్ట్రానికి సరిపడా సన్నబియ్యం కావాలంటే సన్నవడ్ల సాగును ప్రోత్సహించాలని భావించి, క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తూ సన్నవడ్ల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.మన రైతులు పండించిన సన్నవడ్లే సన్నబియ్యంగా పేదల కడుపు నింపుతోందని అభిప్రాయపడ్డారు.వరి దిగుబడిలో ఇవాళ పంజాబ్ ను అధిగమించి తెలంగాణ నంబర్ వన్ గా ఎదిగిందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సర్పంచ్ ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని,తను సీఎం అయ్యేనాటికే సర్పంచ్ ల పదవీకాలం ముగిసిపోయిందని గుర్తు చేశారు.గత సీఎం కేసీఆర్ అందినకాడల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని దుయ్యబట్టారు.ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేదని పరిస్థితి,రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించలేని పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని విమర్శించారు. ఇప్పటివరకు ఈ ప్రభుత్వం రైతు కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీ చేయలేకపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే చేసి చూపించామని రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక,విద్యుత్ శాఖమంత్రి బట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పరిశ్రమలు,ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి,రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో వర్షాకాలం ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు





**వర్షాకాలం..వ్యాధులతో సమరం..**

**రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జూన్16(సూర్యరేఖ)** వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ఎలాంటి ఇబ్బందులు,సమస్యలు తలెత్తకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలో వర్షాకాలం శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ జీహెచ్ఎంసీ సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు.వ్యర్థ పదార్థాలు మట్టి కుప్పలు ఉండకుండా,ప్రతి రోడ్డు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ముఖ్యంగా మురుగు నీరు రోడ్లపై పారకుండా చర్యలు తీసుకోవాలని అన్ని కాలనీలు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండేలా చర్యలు తీసుకుని ఆదర్శవంతమైన డివిజన్‌గా మైలార్ దేవ్ పల్లిని తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసీ సిబ్బంది అధికారులను ఆదేశించారు.వర్షపు నీరు నివాస గృహాల మధ్య నిల్వ ఉండకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. డివిజన్ లో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకొని పని చేయడం జరుగుతుందన్నారు.అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని వివరించారు. వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి అందరం అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఏఎంహెచ్ఓ రజనీకాంత్ నరసింహారెడ్డి శేఖర్ డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్,పార్టీ సీనియర్ నాయకులు అడికె జనార్ధన్,జోగి రవి రావుల భాస్కర్ బి. నరసింహ సంతూగౌడ్ మహేందర్ రెడ్డి మురళీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి కిరణ్ శంకర్ మజార్ సీహెచ్. ప్రభుదాస్ రమేష్ రాజు స్వామి పొప్పట్ వెంకట్ రెడ్డి రామారావు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనలో దేశం మరింత వృద్ధి





**ప్రజలకు వివరించిన రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జూన్16(సూర్యరేఖ)** వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ ఈ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దేశానికి ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపు తేవాలన్నదే ధ్యేయమని రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతికాలనీ బృందావన్ కాలనీలో పలు పాఠశాల ప్రాంగణంలో అదేవిధంగా బస్తీ రోడ్డు ఇరువైపులా భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు వికాసిత్ భారత అమృత కాలం సేవ సుపరిపాలన కార్యక్రమాన్ని పార్టీ డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాని మోదీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని,అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు.పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..11 సంవత్సరాల భారతదేశం అన్ని రంగాల్లో ముందుకెళ్లిందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఎదిగిందన్నారు.11 సంవత్సరాలలో దేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడికె జనార్ధన్,జోగి రవి రావుల భాస్కర్,బి నరసింహ,సంతూ గౌడ్ మహేందర్ రెడ్డి మురళీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి మధుసూదన్ రెడ్డి ఎన్ను శంకర్ రెడ్డి,కిరణ్,శంకర్ మజార్ సీహెచ్ ప్రభుదాస్,రమేష్,రాజు స్వామి పొప్పట్ వెంకట్ రెడ్డి,రామారావు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషివి జగన్..

**మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**భవిష్య తరాలకు నువ్వు ఆదర్శం కావాలి..**

**అనాథ విద్యార్థులకు రేయిన్ కోట్,ల పంపిణీలో పాల్గొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**మేడ్చల్,జూన్16(సూర్యరేఖ)** గౌడవెల్లి మాజీ సర్పంచ్ అప్పమ్మగారి జగన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని గౌడవెల్లిలోని కృషి హోంలో అనాథ పిల్లలకు రెయిన్ కోట్,లను మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా అప్పమ్మగారి జగన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదింటి ఆడపిల్లలకు పుస్తె మెట్టెలను అందజేస్తున్న ఆయన తన పుట్టినరోజు సందర్భంగా వర్షాకాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వర్షంలో తడువద్దనే ఉద్దేశంతో రెయిన్ కోట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు జగన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని వారి వారి పుట్టినరోజు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు కృషి సంస్థతో పాటు దాతలు చేసే సహాయాన్ని సద్వినియోగం చేసుకొని,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.



అనంతరం పద్మజగన్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్,దయానంద్ యాదవ్,మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రణధీర్ రెడ్డి,గోమారం శ్రీనివాస్ రెడ్డి,సంజీవ, హేమంత్ రెడ్డి,పెంటయ్య,జైపాల్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,సింహాలు యాదవ్ కే.రాజు శ్రీనివాస్,కృష్ణ యాదవ్,భాస్కర్ రెడ్డి,నవీన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిత్యానందను కలిసిన వీర్లపల్లి భాగ్యరెడ్డి

**నిత్యానందకు శాలువా కప్పి సన్మానం చేసిన వీర్లపల్లి భాగ్యరెడ్డి**




**మేడ్చల్,జూన్16(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో ఎల్లంపేట గ్రామపంచాయతీ నూతన పురపాలక సంఘం కార్యాలయంగా ఏర్పాటవడంతో సదరు పురపాలక సంఘం నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. నిత్యానందను తన కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్లపల్లి భాగ్యరెడ్డి సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన పురపాలక సంఘం కమిషనర్ నిత్యానందను శాలువా కప్పు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తలారి అశోక్, సారా రాజశేఖర్ గౌడ్ జింకల నరేష్,రాజశేఖర్, బలరాం చారి,ఆదిత్య,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులకు పీఆర్పి చెల్లింపుకు చర్యలు చేపట్టండి

**సిఎంఓఐ ఆధ్వర్యంలో జీఎంకు వినతి**




**మందమర్రి,జూన్16(సూర్య రేఖ)**సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ)ను జాప్యం చేయకుండా సంస్థ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పీఆర్పీని తక్షణమే చెల్లించాలని చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జిఎం జి.దేవేందర్ కు వినతి పత్రం సమర్పించారు.సింగరేణి సంస్థ సి అండ్ ఎండి బలరాం నాయక్ కు వారి సమస్యను చేరవేసి,పరిష్కరించే దిశగా యాజమాన్యం అడుగులు వేయాలని కోరుతూ సిఎంఓఐ అధ్యక్షతన సోమవారం జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మందమరి ఏరియా సిఎంఓఐ అధ్యక్షుడు ఎస్ రమేష్ మాట్లాడుతూ..సింగరేణి సంస్థ అభివృద్ధిలో ముందు ఉండే అధికారులకు పిఆర్పి చెల్లింపు ఆలస్యంపై అసహనం వ్యక్తం చేశారు.అధికారులకు జీతంలో భాగమైన పీఆర్పీ చెల్లింపు విషయంలో జరుగుతున్న జాప్యం మూలాన అధికారులలో అసంతృప్తి నెలకొన్నదని తెలిపారు.అంతేకాకుండా 2022-23 సంవత్సరానికి రావాలసిన పీఆర్పీ చెల్లింపునకు జాప్యానికి కారణాలు ఏమిటో తెలుపాలని,పీఆర్పీ చెల్లింపులో ఇకపై జాప్యం జరిగినచో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఇకనైనా పీఆర్పీని త్వరగా చెల్లించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డి నాగవర్ధన్,ఆర్ నరేష్,సెక్రటరీ వి సంతోష్,జాయింట్ ట్రెజరీతో పాటు ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్,కేకే ఓసిపి పిఓ ఎం.మల్లయ్య,ఏజెంట్ రాంబాబు,శాంతికని పీవో కాదీర్,పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రికి విద్యుత్ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**రామాయంపేట,జూన్16(సూర్య రేఖ)** ప్రభుత్వ ఆసుపత్రికి 24 గంటల విద్యుత్ సౌకర్యం కోసం స్థానిక మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు రామాయంపేట మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి వరకు హెచ్టి లైన్ ఏర్పాటు కోసం కాంగ్రెస్ నాయకులు విద్యుదీకరణ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు మాట్లాడుతూ..విద్యుత్ స్తంభాలు వేయడానికి కాంగ్రెస్ నాయకులు ముందస్తు చర్యలు తీసుకుంటూ కొంతమంది విద్యుత్ స్తంభాలు వేయకుండా హెచ్టి లైన్ వేయకుండా అడ్డుపడుతుండగా కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి పోలీసుల సహాయంతో సమస్యను పరిష్కరించి ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చిన అభివృద్ధి పనులను ఆపేది లేదంటూ విద్యుదీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ విద్యుదీకరణ ఏర్పాటు కోసం సుమారుగా రూ.10 లక్షలతో ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు రోగుల ఆపరేషన్ల సౌకర్యార్థం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మూడు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా పట్టణంలోని రాజేంద్రనగర్ సాయిబాబా గుడి ప్రాంతంలో కూడా విద్యుద్దీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.పట్టణంలో జరుగుతున్న ఈ అభివృద్ధి పనులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 17 జూన్ 2025

# మొద్దు నిద్రలో మేడ్చల్ మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య

- ప్రైవేటు పాఠశాలల్లో కళ్ళు చెదిరే ఫీజులు..
- జీవో 1కి తూట్లు..
- అడ్డగోలుగా ఫీజుల వసూలు..
- అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం..
- నిబంధనలకు నీళ్లు..లక్షలు వసూళ్లు..
- చదువు కొనలేక..తల్లిదండ్రుల విలవిల
- ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం..
- మేడ్చల్ మండలంలోనే సుమారు 80కి పైగా ప్రైవేటు పాఠశాలలు..
- ఉదాసీన వైఖరిలో మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య









విద్యా దందా కోరలు చాచింది.రోజురోజుకి విస్తరిస్తున్న కార్పొరేట్ స్కూళ్లు వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్నాయి.దోపిడీ కేంద్రాలుగా మారుతున్నాయి.ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల ధనదాహం తల్లిదండ్రుల్ని పీల్చి పిప్పిచేస్తోంది. డబ్బే ధ్యేయంగా విద్యా విలువల్ని తుంగలోకి తొక్కేస్తున్నారు.ఎల్కేజీ అడ్మిషన్లకే రూ.లక్షలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ స్కూళ్లలో కనీస సౌకర్యాలు సైతం ఉండవు. పాఠశాలలో విద్యార్థులు ఆడుకోడానికి సరైన ప్లే గ్రౌండ్ ఉండదు.పిల్లలు స్కూల్లోనే తినాలి.దీనికి అదనంగా డబ్బులు చెల్లించాలి.ఒక్క ఫీజుతోనే సరిపోదు ఫీల్డ్ ట్రిప్,ప్రాజెక్టు వర్క్,స్పోర్ట్స్,లాబ్స్, లైబ్రరీ అంటూ అదనపు ఫీజులు వసూలు చేస్తారు. వీటికి రశీదులు కూడా ఉండవు.మేడ్చల్ మండలంలోని ప్రైవేట్ స్కూళ్లలో దోపిడీ ఈ విధంగా కొనసాగుతోంది.

**మేడ్చల్,జూన్16(సూర్యరేఖ)** చదువే వ్యాపారకేంద్రాలుగా తమలాగే తమ పిల్లలు కష్టపడొద్దు.చదువులకు ఎంత ఖర్చైనా ఫర్వాలేదు. వారిని మంచి చదువులు చదివించి. ఉన్నత స్థానాల్లో నిలపాలనుకుంటున్న తల్లిదండ్రుల ఆశలను మేడ్చల్ మండలంలోని ప్రైవేటు,కార్పొరేట్ స్థాయి బడులు సొమ్ము చేసుకుంటున్నాయి.వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా ఆందోళనకు గురి చేస్తున్నారు.విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి నిబంధనలు పాటించడం లేదు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం, మండల విద్యాశాఖ అధికారి సదరు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకపోవడం ఆందోళన కలిగించే విషయం.6 నుంచి 14 ఏళ్లలోపు పిల్లలంతా బడిలో చేరి ఉచితంగా చదువుకోవాలనే ఉద్దేశంతో 2009 ఆగస్టు 27న కేంద్ర ప్రభుత్వం 'ఉచిత నిర్బంధ విద్యా బాలల హక్కు చట్టం' రూపొందించింది.ఎంతో ఉన్నతమైన ఈ చట్టం అపహాస్యం అవుతోంది.ఈ విషయాన్ని అధికారులు మరిచిపోవడం విస్మయానికి గురిచేస్తోంది.ప్రవేటు విద్యాసంస్థలకు జీవో నంబర్ 1 ఫీజుల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం 15 ఏళ్ల క్రితం జారీ చేసిన జీవో నంబర్ 1 అటకెక్కింది.పదేళ్ల క్రితం మండలంలో ఒకటి రెండు మాత్రమే ప్రైవేట్ విద్యా సంస్థలు ఉండగా ప్రస్తుతం వీధికొకటి వెలిశాయి.

పాఠశాల విద్యను శాసించే స్థాయికి వీటి కార్యకలాపాలు విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. మేడ్చల్ మండల కేంద్రంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఎల్కేజీ,యూకేజీలకు ఏడాదికి రూ.30 వేల వరకు ఫీజు వసూలు చేస్తుండటం గమనార్హం. పుస్తకాలు యూనిఫాం అవసరం ఉన్నా లేకున్నా పాఠశాలల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అదనంగా మరో రూ.10 వేలు ఖర్చవుతోంది. ఒకటి నుంచి 7వ తరగతి వరకు హాస్టల్ అయితే రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు ముట్టజెప్పాల్సిందే.వీటితో పాటు పుస్తకాలు,ఇతర ఖర్చులకు రూ.20 వేలు వసూలు చేస్తున్నారు. స్థానికంగా పేరుగాంచిన పాఠశాలల్లో ఫీజులు వింటే తల్లిదండ్రులకు పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి. అడ్మిషన్ల పేరిట యథేచ్ఛగా డొనేషన్లు వసూలు చేస్తున్నా అడిగే నాథుడే కరువయ్యాడు.తరగతిని బట్టి అడ్మిషన్ ఫీజు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఉంటోంది.వాస్తవానికి ఈ ఫీజును పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీలో చర్చించి అనుమతి తీసుకోవాల్సి ఉంది.దానిని డీఈవో దృష్టికి తీసుకెళ్లి వసూలు చేసుకోవాలనే నిబంధన ఉంది.ఎక్కడా ఈ నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదు.మేడ్చల్ మండలంలోని కొన్ని పాఠశాలలకు మైదానాలు పార్కింగ్ స్థలాలు లేవనేది అధికారులకు తెలియనిది కాదు. విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంలోనూ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నాయి.అర్హులైన బీఈడీ,డీఈడీ ఉపాధ్యాయులు,ఎంఈడీ చేసిన ప్రధానోపాధ్యాయులను నియామించాల్సి ఉన్నా ఎక్కడా వీరి ఊసేలేదు.

# విమానం ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలి







**ప్రేమావతిపేట్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పొనమోని మల్లేష్ యాదవ్**

**రాజేంద్రనగర్,జూన్16(సూర్యరేఖ)** విమానం ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రేమావతిపేట్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పొనమోని మల్లేష్ యాదవ్ అన్నారు.ఆదివారం సాయంత్రం ఈ మేరకు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో అహ్మదాబాద్ లో విమానం కూలిపోయిన దుర్ఘటనలో సుమారుగా 275 మంది ప్రాణాలు కోల్పోవడంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ప్రేమావతిపేట్ గ్రామ నందీశ్వర ఆలయం నుంచి మహంకాళి అమ్మవారి ఆలయం వరకు కొవ్వత్తుల ర్యాలీ జరిపి వారి ఆత్మకి శాంతి కలగాలని ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విమాన ప్రమాదంలో 275 మంది ప్రాణాలు కోల్పోవడం బాధకరమన్నారు.ఈ కార్యక్రమంలో విలేజ్ డెవలప్ మెంట్ కమిటీ సభ్యులతో పాటు అన్ని పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థ నాయకులు సలహాదారులు గోల్కొండ రాజ్ కుమార్,సురేష్ ముదిరాజ్ కోశాధికారి విశ్వనాథ్ సాగర్,ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం ఉపాకోశాధికారి మురళి మోహన్,శ్రీధర్ సురేందర్ రెడ్డి,జి.సుధీర్ డి.ప్రేమ్ సాగర్ ఆర్గనైసింగ్ సెక్రటరీ కె.జనార్ధన్ జాయింట్ సెక్రటరీ బి.ఆర్. సుమన్ కృష్ణ ఎం.ప్రవీణ్ నర్సింహా సురేష్ చారి కె.మహేష్ బాబురావు ఎడ్లకాడి రవి ఉపాధ్యక్షుడు ఎడ్లకాడి చంద్రశేకర్ జి.నాని,నవీన్ కుమార్ సాయిరాం ప్రసాద్ కౌశిక్ అభిలాష్ శ్రీకాంత్ మోహన్ జి.అక్షయ్ జి.ద్వారకేష్ కె.గౌతమ్ శివ ఎ.సూర్య అంకిత్, అనిరుద్,అక్షిత్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- తహసీల్దార్ రజనీకుమారి



**రామాయంపేట,జూన్16(సూర్య రేఖ)** రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో సోమవారం మండల తహసీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తహసీల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ..దంతపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ప్రజల నుండి 70 దరఖాస్తులు వచ్చాయని,వాటిని పరిశీలించి త్వరలో పరిష్కారం చేస్తామని తెలిపారు.భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.నేడు జరగబోయే పర్వతాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సును ప్రజలు విజయవంతం చేయాలని తెలిపారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ గౌస్ మైయినోద్దీన్,గోపి మండల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు..



**రామాయంపేట,జూన్16(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన కోనాపురం దివంగత వైఎస్ వెంకటి భార్య రేణుకకు సీఎంఆర్ఎఫ్ క్రింద రూ. 32 వేల చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేశారు.బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసినందుకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,షేక్ ఇమామ్,బీర రామచంద్రం,మేతరి కిషన్,ముత్తరగల్ల పోచయ్య బట్టి సత్యం,మంగలి సత్యం,మంగలి పవన్,బీర స్వామి,బీర ఆంజనేయులు గాయంతి వెంకటేశం,దోనేటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంలో లాభ సాటి పంటల సాగుపై దృష్టి సారించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కామారెడ్డి,జూన్16(సూర్య రేఖ)** హైదరాబాద్ ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలలో నూతనంగా రైతు నేస్తం అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీతక్క, ఇతర మంత్రులు,సీఎస్ కె.రామకృష్ణారావులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరన్నర కాలంలో రైతుల సంక్షేమానికి రూ.70 వేల కోట్ల వ్యయం చేసినట్లు తెలిపారు.9 రోజుల వ్యవధిలో రైతుల భూమి కలిగిన ప్రతి ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్,జిల్లా వ్యవసాయ అధికారి ఆర్.తిరుమల ప్రసాద్,రైతులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలో పాతవి కొత్తవి మొత్తం 72 రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా జిల్లాలోని రైతులు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయాన్ని లాభ సాటిగా చేయడానికి అవసరమైన మెలకువలు నేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ ను ఆదేశించారు.

# డైరెక్ట్‌గా ఓటీటీలోకి కీర్తి సురేశ్- సుహాస్ మూవీ




తెలుగులో ఫేమస్ పద్యాల్లో 'ఉప్పు కప్పురంబు.. నొక్క పోలికనుండు' ఒకటి. ఈ పద్యాన్నే టైటిల్‌గా పెట్టుకుని ఓ సినిమా వచ్చేస్తోంది. హీరోయిన్ కీర్తి సురేశ్- హీరో సుహాస్ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ ఉప్పు కప్పురంబు. ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలోనే రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్ తన ఓటీటీ ప్లాట్‌ఫామ్ కోసం రూపొందించిన ఒరిజినల్ మూవీ ఇది.

**ఓటీటీలో..**

ఐవి శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎల్లనార్ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాధికా లావు నిర్మించారు. సినిమా బండి ఫేమ్ వసంత్ కథ అందించారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. జూలై 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. చిట్టి జయపురం గ్రామవాసులు అందించే వినోదాల విందుకు సిద్ధంగా ఉండమని ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది.



# ఎ ఏంటి.. రాజా సాబ్‌కి సీక్వెల్ కూడానా.. మారుతి ఇచ్చిన క్లారిటీతో ఫ్యాన్స్ షాక్

రెబల్ స్టార్ ప్రభాస్ అరడజను సినిమాల షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఆయన గత కొద్ది రోజులుగా నటిస్తున్న ది రాజా సాబ్ టీజర్ ఈ రోజు విడుదలైంది. ఈ టీజర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అని చెప్పాలి. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్ కూడా మరింత జోష్ తీసుకొచ్చింది. ప్రభాస్ కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోగా, సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అన్ని కూడా ప్రేక్షకులకి మంచి మజాని అందించాయి. టీజర్‌లో ప్రభాస్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించాయి. వీఎఫ్ఎక్స్, తమన్ బీజీఎం మాత్రం టాప్ నాచ్‌లో ఉంది. ఇక కెమెరా వర్క్ కూడా గ్రాండియర్‌గా ఉంది. టీజర్‌తో రాజా సాబ్ మూవీపై భారీ అంచనాలు పెరిగాయి. డిసెంబర్ 5న విడుదల కానున్న ఈ చిత్రం కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రొమాంటిక్ కామెడీ హారర్ థ్రిల్లర్ గా ది రాజా సాబ్ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమా ఎవరి ఊహలకు అందదని మారుతి అన్నారు. ఈ మూవీ రన్ టైం, సీక్వెల్‌పై ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ సినిమాకు సంబంధించి చాలా కంటెంట్ తీసేసిన మారుతి ఫైనల్‌గా మూడు గంటల పాటు సినిమాని రెడీ చేస్తున్నట్టు చెప్పుకొచ్చాడు. తీయాల్సిన సీన్లు కొన్ని ఉన్నాయి. పాటలు బాలెన్స్. అవన్నీ కలిపితే మూడున్నర గంటలు గ్యారెంటీ. దాన్ని ఎంత ట్రిమ్ చేసినా మూడు గంటల లెక్క తేలుతుంది అని చెప్పుకొచ్చారు. ఇక ది రాజా సాబ్ మూవీకి సీక్వెల్ ఏమైనా ఉంటుందా?' అనే ప్రశ్నకి మారుతి స్పందించారు. పార్ట్ 2 కోసం బలవంతంగా స్టోరీని సాగదీసి రుద్దనని స్పష్టం చేశారు. 'మూవీ పూర్తయ్యాక చూద్దాం. పార్ట్ 2 కోసం బలవంతంగా కథ సాగదీసి రుద్దను. దానిపై ఫుల్ క్లారిటీ మాకు ఉంది. నటీనటులకు 8 గంటల వర్క్ అనేది సాధారణం. కానీ ఈ మూవీ కోసం మేము 18 గంటలు వర్క్ చేశాం. అందుకే టీజర్ సహా ఇంత మంచి అవుట్ పుట్ వచ్చింది.' అని చెప్పుకొచ్చారు. తమన్ అద్భుత మ్యూజిక్ అందిస్తున్నారు. అది సినిమాకే హైలెట్‌గా నిలుస్తుంది. హీరో ఎంట్రీ సాంగ్, ముగ్గురు హీరోయిన్స్‌తో మరో సాంగ్ అన్నీ డార్లింగ్ ఫ్యాన్స్‌తో పాటు ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తారని స్పష్టం చేశారు. ఓ అభిమానిగా నా హీరోను ఎలా చూపించాలనుకున్నానో అలానే చూపించా. ప్రభాస్ ప్రత్యేక కామెడీ టైమింగ్‌ను పాన్ ఇండియా స్థాయిలో చూపించాలనుకున్నాం. హారర్ కామెడీ జానర్‌కు డిఫరెంట్‌గా ఈ స్టోరీ ఉంటుంది. ప్రభాస్‌కు నాపై ఉన్న నమ్మకంతో ఈ తరహా కథ చేశాను అని మారుతి చెప్పుకొచ్చారు.



# తండ్రి జేబులో నుండి డబ్బులు కొట్టేసిన అక్కినేని హీరో..

## మరి ఈయన కొడుకులు సంగతేంటి?

తెలుగు సినీ రంగానికి ఎన్టీఆర్, ఏఎన్నార్ రెండు కళ్లు అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రమశిక్షణతో వారిద్దరు తమ నటనా జీవితాన్ని సాగించారు. నేటితరం నటులకు వారు ఆదర్శం. తెలుగుభాషా పరిరక్షణకు అక్కినేని నాగేశ్వరరావు ఎంతో కృషి చేశారు. తెలుగు చిత్రపరిశ్రమను మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి అక్కినేని ముఖ్య కారకుడు. ఏఎన్ఆర్ కేవలం 16 ఏళ్ల వయసులోనే సినీ రంగంలోకి అడుగుపెట్టి తనదైన శైలిలో ప్రేక్షకులని అలరించారు. తుదిశ్వాస వరకు కూడా సినిమాల్లో నటిస్తూ తన ప్రతిభను చాటారు. తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాగేశ్వరరావు , సినీ పరిశ్రమలో ఎన్నో అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ లాంటి అత్యున్నత పురస్కారాలను అందుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు తనయుడిగా ఇండస్ట్రీకి వచ్చి తండ్రికి తగ్గ తనయుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నాగార్జున. విదేశాల్లో చదువు పూర్తి చేసుకున్న నాగ్ 'విక్రమ్' సినిమాతో హీరోగా సినీ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం 'మన్మథుడు' అనే ట్యాగ్‌తో మహిళా అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నారు. వరుస విజయాలతో కింగ్ నాగ్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నాగార్జున, త్వరలోనే కుబేర అనే సినిమతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'కుబేర' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ గత రాత్రి హైదరాబాద్‌లో జరగగా, ఈ కార్యక్రమంలో నాగార్జున ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఈ ఈవెంట్‌లో యాంకర్ సుమతో నాగార్జున చిట్‌చాట్ లో భాగంగా ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. "అక్కినేని నాగేశ్వరరావు గారి వాలెట్ నుంచి డబ్బులు దొంగతనం చేశారా?" అనే ప్రశ్నకు "అవును, చేశాను!" అని నవ్వుతూ సమాధానమిచ్చారు. డబ్బు సంపాదించాలంటే ఉండకూడని లక్షణాలు ఏంటని అడిగితే, "ఆశ, బద్ధకం" అని తెలియజేశారు. ప్రస్తుత తరం యువతకు ఇచ్చే సలహా ఏమిటన్న ప్రశ్నకు "ఫోన్ చూడటం తగ్గించండి" అని సమాధానం ఇచ్చారు. అయితే నాగ్ కామెంట్స్ పై నెటిజన్లు "మీరూ అందరి మాదిరిగానే తండ్రి పాకెట్‌లోంచి డబ్బులు తీసారా?" అంటూ ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. అయితే తన కొడుకులు చైతూ, అఖిల్‌లు మాత్రం తన మాదిరిగా డబ్బులు దొంగతనం చేయలేదని స్పష్టం చేశారు. అందుకు కారణం తాను పర్స్ వాడకపోయేవాడినని చెప్పుకొచ్చారు.

# ఓర చూపులతో పిచ్చెక్కిస్తున్న శ్రీలీల



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,